నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
18 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# జిల్లాలో ఆయిల్ డిపోల కొనసాగింపు చర్యలేవి?

## పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో సూరారెడ్డిపాలెం వద్ద ఆయిల్ డిపోలను కొనసాగింపుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో కొన్ని ఆయిల్ డిపోలతో పాటు ప్రకాశం జిల్లాలో సురారెడ్డిపాలెం వద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్ ఆయిల్ కంపెనీలను కూడా మూసివేయుటకు ప్రభుత్వ ప్రతిపాదనలు ఏమన్నావున్నాయని, సదరు కంపెనీల ట్యాంకర్ వర్కర్ల యూనియన్, కొన్ని ఇతర యూనియన్లు అన్ని ఆయిల్ డిపోలను కొనసాగించాల్సిందిగా కోరారు. ఈ విషయంలో ప్రభుత్వ చర్యల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ



వాయువుల శాఖ సహాయక మంత్రి రమేష్ తేలి వివరణ ఇచ్చారు. ఆయిల్ డిపోల స్థాపన లేక మూసివేత అనేది ఆర్థిక సాధ్యత, భద్రతా ఆందోళనలు, నిర్దిష్ట ప్రాంతాలు, చట్టబద్ధమైన నిభందనలను నెరవేర్చడం వంటి వివిధ కారకాలపై ఆధారపడి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చేసే వాణిద్య నిర్ణయమని తెలిపారు. సురారెడ్డిపాలెం వద్ద నున్న ఆయిల్ డిపోలను కొనసాగించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం టాంక్ - ట్రక్ ఆపరేటర్ల అసోసియేషన్ కోరిందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తెలిపిందన్నారు. దేశంలో ఆయిల్ డిపోలను మూసివేసే ప్రతిపాదన ఏమీ లేదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తెలిపాయని, ప్రకాశం జిల్లాలో సురారెడ్డిపాలెం వద్ద ఉన్న ఆయిల్ డిపోలను మూసివేసే ప్రతిపాదనలు కూడా ఏమీ లేవని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్ ఆయిల్ కంపెనీలు తెలిపాయని కేంద్రమంత్రి తెలియజేశారు.



6 లో...

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన

# 'బూచేపల్లి నివాసం'

### కనుల పండువగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

# బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల రద్దు దారుణం

## బలహీనవర్గాలను విద్యకు దూరం చేయడమే జగన్ లక్ష్యం

## బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం పోరాడుతాం: ఎమ్మెల్యే రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అభ్యసించడం కోసం బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా విద్యా బోధన అందజేస్తున్నారని, అలాంటి పథకం రద్దు చేయడం బలహీన వర్గాలను విద్యకు దూరం చేయాలనే కుట్ర భాగమని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పంగులూరు మండలంలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వచ్చిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను స్థానికులు పలువురు బెస్ట్ అవైలబుల్ పథకం తొలగించడం వల్ల పిల్లలను చదివించడం కష్టంగా ఉందని ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను రద్దు చేయడం సమంజసం కాదు. ఈ రద్దు నిర్ణయంతో



గిరిజన,ఎస్సీ,ఎస్టీ పేద విద్యార్థులకు నాణ్య మైన విద్య అందని ద్రాక్షగా మారింది. ఈ పథకాల కింద కొన్ని వేల మంది విద్య నభ్యసించారు. వీరందరూ ఎస్సీ,ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మాత్రమే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆపేయటం తగునా? అని ప్రశ్నించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్లో చదివిన ఎంతోమంది గిరిజన విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా, ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. అటువంటి స్కీమ్ ప్రభుత్వం రద్దు చేయడం చూస్తే ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అణచివేతకు శ్రీకారం చుట్టినట్లేనని అన్నారు. వ్యవసాయ కూలీలు వారి ప్రాంతంలో పనులు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి పనులు చేసుకుంటూ, ఈ పథకం ద్వారా వారి పిల్లలను హాస్టల్లో వదిలి చదువుకు, భోజన వసతికి ఎలాంటి ఇబ్బంది లేదని నిశ్చింతగా వలస వెళ్లి పనులు చేసుకునేవారు. కానీ ఇప్పుడు 'అమ్మ ఒడి' పథకం ఇచ్చామని సాకుతో, అర్థాంతరంగా రద్దు చేయడం వలన కొన్నివేల కుటుంబాలను ప్రభుత్వం అంధకారంలోకి నెట్టినట్లే అని అన్నారు. తక్షణమే పాత జివో ను కొనసాగించి, కొత్త జీవోను రద్దు చేసి, బెస్ట్ అవైలబుల్ స్కీంను పునః ప్రారంభించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.



12 లో...

## తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యం: కొండెపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి



7 లో...

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీలో మాజీ ఎమ్మెల్యే బీఎన్ విస్తృతంగా ప్రచారం

## స్వాముల సద్ది నిమిత్తం 40 వేలు విరాళం ఇచ్చిన: ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక సంత బజారులో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్నటువంటి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమానికి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ 41 రోజులు కూరగాయలు నిమిత్తం 40 వేల రూపాయలు విరాళాన్ని ఇచ్చారు. ఆదివారం టిడిపి నాయకులు విరాళాన్ని కమిటీ సభ్యుల కందుల వెంకటేశ్వరరావు, నాగుల పున్నారావు, కంచి శ్రీనివాసరావు, ఉయ్యూరు రవీంద్ర బాబు లకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామ కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఎం ఆర్ కె మూర్తి, దివి శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, విన్నకోటి రామారావు, పెనుమర్తి రత్తయ్య, వంగర శ్రీనివాస్ చక్రవర్తి, సొంటి కోటయ్య, సుబ్బయ్య, రంగయ్య లు పాల్గొన్నారు.

## 341 రోజులు అంగన్వాడీల దీక్ష చేస్తే ముఖ్యమంత్రి కరుణిస్తాడు: భాగ్య శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 341 రోజులు పాటు 3648 కిలోమీటర్లు సంకల్ప యాత్రతో పాదయాత్ర చేసి అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలు నట్టేట ముంచారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్డి భాగ్య శ్రీధర్ బాపట్ల పట్టణం ఐసిడిఎస్ కార్యాలయం ముందు ఆరు రోజులుగా ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సంఘీభావం తెలియజేశారు శ్రీధర్. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దున్నపోతు మీద వాన పడితే మందమైన చర్మానికి స్పర్శ ఉండదని అలాగే అంగన్వాడీలు ఆరు రోజులుగా ధర్నా చేస్తున్న జగన్కు ఎటువంటి చలనం లేదని జగన్మోహన్ రెడ్డికి చలనం వచ్చేంతవరకు అంగన్వాడీలకు అండగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తోడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ తో పాటు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి బత్తుల అశోక్ పాల్గొన్నారు.

## ధనుర్మాస మేలుకొలుపు-నగర సంకీర్తన



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం లో ధనుర్మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సమరసత సేవా ఫౌండేషన్ నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల రోజులు విష్ణుమూర్తికి ప్రీతికరమైన రోజులని ఈ రోజుల్లో స్వామిని పూజించటం వల్ల సకల సౌభాగ్యాలు కలుగు తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన సంఘం కన్వీనర్ కొసనం భాస్కర వెంకటరమణ, కౌతరపు సుబ్రహ్మణ్య ప్రసాద్, గుద్దంటి జగన్మోహనరావు, జొన్నాదుల ఉమామహేశ్వరరావు, జంజనం హేమశంకర రావు,దీవి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# దిద్దుబాటు యాత్ర తో పార్టీకి మేలు జరిగేనా?: కళ్ళం హరినాధ రెడ్డి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపీ కార్యకర్తలను కలుసుకుని వారి పట్ల గత కొన్ని సంవత్సరాలుగా బాపట్ల నాయకత్వం చూపిన నిరాదరణ మరియు నియోజకవర్గం లో అనేక వ్యవస్థలలో జరిగిన పొరపాట్లు మరియు పార్టీకి నష్టం కలిగించే అంశాలను సరిదిద్దుకోవడానికి జరుపుతున్న పర్యటనలో అనేక సమస్యలు బహిర్గతం అవుతున్నాయి. అందులో ప్రధానంగా ట్రాక్టర్ యజమానులు ఆర్థికంగా నష్టపోయిన అంశం వచ్చే శాసనసభ ఎన్నికలలో పార్టీ కి తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉంది. గత అయిదు సంత్సరాలుగా నియోకవర్గస్థాయిలో ఇసుక మాఫియా ట్రాక్టర్ యజమానుల కు బాడుగ తోలకము లేకుండా చేస్తున్నారు. నియోజవర్గంలోని ప్రతి ఒక్కరూ మాఫియా ల వాహనాల ద్వారా మాత్రమే ఇసుక తెప్పించుకోవాలి. స్వంత ట్రాక్టర్ ఉన్న వారు కూడా తమ ట్రాక్టర్ ద్వారా ఇసుక తెచ్చుకోవడానికి లేదు. కేవలం మాఫియా వాహనాల ద్వారా మాత్రమే ఇసుక తెచ్చుకోవాలి. ఏ ఒక్కరు తమ ట్రాక్టర్ ద్వారా ఇసుక తెచ్చుకోవడానికి ప్రయత్నించినా కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేసే పరిస్థితి సృష్టించి ట్రాక్టర్ యజమానులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు అని, ఇది పార్టీ కి తీవ్ర నష్టం కలిగించే అంశం అని కార్యకర్తలు భావిస్తున్నారు. నియోజవర్గంలో షుమారు 1000 ట్రాక్టర్లు బాడుగలు లేక ఖాళీగా ఉన్నాయి. ట్రాక్టర్ యజమానులు అప్పుల పాలయ్యారు. ఒక్కొక్క ట్రాక్టర్ కు ఏడాదికి రెండు లక్షల రూపాయలు బాడుగ ద్వారా గతంలో ఆదాయం ఉండేది. షుమారు 20కోట్ల రూపాయిలు సంవత్సరానికి చొప్పున మొత్తం అయిదు సంవత్సరాలకు గాను షుమారు 100 కోట్ల రూపాయలు కేవలం బాడుగల సొమ్ము ట్రాక్టర్ యజమానుల పొట్ట కొట్టి ఇసుక మాఫియా వ్యక్తులు దోచుకున్నారని కార్యకర్తలు భావిస్తున్నారు. సదరు ఇసుక మాఫియా మొత్తం నియోజక వర్గ స్థాయి నాయకుని కనుసన్నల్లో జరుగుచున్నది అని ట్రాక్టర్ యజమానులు భావిస్తున్నారు. ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్లు ఉపాధి కోల్పోయినారు. ప్రస్తుత శాసన సభ్యులు ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి చొరవ చూపలేదు అని మరియు పార్టీ కార్యకర్తలు కూడా దోపిడీకి గురవుతున్నారు అని కార్యకర్తలు భావిస్తున్నారు. బాధితులు వచ్చే ఎన్నికల్లో తమ ఓటుతో ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉంది అని ఇది పార్టీ కి నష్టం కలిగించే అంశం కావున పార్టీ అధిష్టానం వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని కార్యకర్తలు కోరుచున్నారు. ఇసుక మాఫియా నడిపే వారికి వచ్చే ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే అవకాశం ఇవ్వకూడదని కార్యకర్తలు భావిస్తున్నారు.

## తాండ్ర ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మాజీ సైనికుల వార్షిక ఆత్మీయ సమ్మేళనం



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పాండురంగపురం సముద్ర తీరాన బాపట్ల జిల్లా మాజీ సైనికుల వార్షిక ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివ రావు అధ్యక్షతన జరపబడింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ సరిహద్దులలో దేశ రక్షణ కోసం సేవ చేసిన సైనికులుగా అంతర్గతంగా దేశం లోని ప్రజలకు సేవలు చేస్తున్న ప్రతి ఒక్కరినీ గౌరవించు కోవాలనే ఆలోచనతో, సేవా తత్పరులైన భారతీయులను, మాజీ సైనికుల వార్షిక ఆత్మీయ సమ్మేళనం లో సత్కరించుకోనే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ... ఈ సంవ త్సరం బాపట్ల జిల్లా లో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా జిల్లా ప్రజల కు సేవ చేస్తున్న నారాయణ బట్టు గారిని సన్మానిం చుకోవటం మా బాధ్యత గా భావిస్తున్నాం అని తెలియ జేశారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు గారిని మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యుల తో కలిసి మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవటం సంతోష దాయకమని తెలియ జేశారు. కార్యక్రమంలో మాజీ సైనికులకు, మహిళలకు మరియు పిల్లలకు ప్రత్యేకమైన క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు గా నిజాంపట్నం యూనియన్ ప్రెసిడెంట్ సుల్తాన్, చెరుకుపల్లి యూనియన్ ప్రెసిడెంట్ సుబ్బారావు మరియు తెనాలి యూనియన్ సెక్రటరీ ఆదినారాయణ మొదలగు వారు పాల్గొన్నారు. మాజీ సైనికులు మరియు కుటుంబ సభ్యులు అందరూ క్రమశిక్షణ కలిగి ఐక్యతతో ఉండాలి అని ఎంపీటీసీ తాండ్ర తెలియజేశారు.అన్ని సౌకర్యాలతో అత్యద్భుతంగా విందు, వినోదాలు మరియు క్రీడలతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియ జేశారు.

## దుప్పట్ల పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న నిరుపేదలకు హలో ప్రేయర్ టవర్ వ్యవస్థాపకులు రెవ. గుమ్మడి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆదివారం దుప్పట్ల పంపిణీ చేయడం జరిగినది. అనంతరం వారికి క్రిస్మస్ సందేశం ప్రకటించి ప్రార్థన చేశారు. ముందు ముందు నిరుపేదలకు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డర్ వై. ఏబు, ఇవాంజెలిస్ యారం శేఖర్ బాబు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## భవాని అమ్మవారికి అభిషేకాలు, పడిపూజ, హెూమగుండం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఎల్ఐసి కార్యాలయం దగ్గర భవాని అమ్మవారికి అభిషేకాలు, పడిపూజ, హెూమగుండం అత్యంత వైభవోపేతంగా జరిగింది. పూజా కార్యక్రమంలో వేగేసిన నరేంద్ర వర్మ అమ్మవారి అభిషేకంలో పాల్గొన్నారు. సబ్బినేని కిషోర్ చౌదరి( భవాని) ఆధ్వర్యంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రామకృష్ణ కపాలి, రామినేని శ్రీనివాస్, గౌరీ శంకర్ భవాని భజన మండలి, అయ్యప్పలు, భవానీలు, శివ భక్తులు, వెంకటేశ్వర స్వామి భక్తులు పాల్గొన్నారు.

## శివలక్ష్మిని పరామర్శించిన కే ఎన్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలో చెరువు పోరంబోకు భూమిని ఆక్రమించారని ప్రశ్నించినందుకు రజక సామాజిక వర్గానికి చెందిన నిడుబ్రోలు శివలక్ష్మి పై దాడి చేసిన కమ్మ కులానికి చెందిన పటకమూరి బ్రహ్మజీపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ డిమాండ్ చేశారు. బ్రహ్మజీ దాడిలో గాయపడి బాపట్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివలక్ష్మిని 17-12-2023న కృష్ణ పరామర్శించారు.రెండు బిసి కుటుంబాల మధ్య జరిగిన వివాదంలో తలదూర్చటమే కాకుండా పోలీసు అధికారుల మాటను కూడా లెక్కచేయ కుండా కేవలం ఒక బీసీ మహిళను అడ్డం పెట్టుకొని పోలీసు స్టేషన్ లో తన మాట వినకుండా దిక్కరించి మాట్లాడిందనే నెపంతో 15-12-2023న రాత్రి షుమారు 8 గంటల సమయంలో శివలక్ష్మి ఇంటికి వచ్చి ఆమెను కులం పేరుతో దూషించి దాడి చేయడాన్ని కులనిర్మూలనా పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుం దన్నారు.గ్రామంలో వైకాపా నాయకుడుగా చెలామణి అవుతూ మహిళలపై ఇటువంటి దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. బ్రహ్మజిని వెంటనే అరెస్టు చేసి శివలక్ష్మికి రక్షణ కల్పించాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శివలక్ష్మి ని పరామర్శించిన వారిలో రజకుల హక్కుల సంఘం నాయకులు కటారి ఏసుబాబు, ఇంకొల్లు భగత్ తదితరులు పాల్గొన్నారు.

**శివలక్ష్మి పరామర్శించిన సిపిఐ నాయకులు**

బడుగు బలహీన వర్గానికి చెందిన మహిళ పై దాడి చేయడం అమానుషమని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్డి భాగ్య శ్రీధర్ పేర్కొన్నారు. కాకుమాను మండలం కొండపాటూరు చెందిన నిడుబ్రోలు శివలక్ష్మను ఆ గ్రామానికి చెందిన అగ్ర కులస్తుడు పి.బ్రహ్మజి దాడి చేసి కొట్టడంతో బాధితురాలు బాపట్ల ప్రభుత్వ ఏరియా వైశాలలో చికిత్స పొందుతున్న శివలక్ష్మను పరామర్శించిన సిపిఐ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్డి భాగ్యశ్రీధర్, ఏ ఐ టి యు సి నాయకులు మామిడి బత్తుల అశోక్ వచ్చి శివలక్ష్మిని దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.



**శివలక్ష్మి కి న్యాయం చేయకపోతే చలో కొండపాటూరు పిలుపునిస్తాం: చేజర్ల సతీష్**

ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి చేజర్ల సతీష్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలో అధికార పార్టీ ఎంపీటీసీ భర్త బ్రహ్మజీ. అనేటువంటి వ్యక్తి సంబంధంలేని గొడవలో తలదూర్చి రజక సామాజిక వర్గానికి చెందిన మహిళ నిడుబ్రోలు శివ లక్ష్మి అనే మహిళపై రాత్రి సమయంలో దాడి చేసి విచక్షణాహితంగా ప్రవర్తించిన తీరును ఖండిస్తూ గాయాలతో ఉన్న శివలక్ష్మిని బాపట్ల ఏరియ గవర్నమెంట్ హాస్పటల్లో పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రజక సంఘాల ఐక్యవేదిక పట్టణ యువజన అధ్యక్షుడు. ఉప్పల దీన్నే గోపీనాథ్, పులిగడ్డ శ్యాం ప్రసాద్, సిరిగిరి మహేష్, వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఈదుమూడిలో ఉచిత వైద్యశిబిరం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదుమూడి గ్రామంలో 'మనం-మన ఊరు-మన ఈదుమూడి'సేవాసంస్థ వ్యవస్థాపకులు కావూరి వాసు ఆధ్వర్యంలో శ్రీరామ్ మల్టీ స్పెషాలిటి ఆస్పత్రి సహకారంతో ఆది వారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వాసు మాట్లాడుతూ ఈదుమూడి గ్రామంను దత్తతగా తీసుకొని ఆరోగ్యసిరిలో భాగంగా ప్రతి నెల మూడవ ఆదివారం అన్నిరకాల వ్యాధులకు సంబందించి డాక్టర్లచే వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలపడం అభినందనీయమన్నారు. అందులో భాగంగానే ఆదివారం జనరల్ మెడిసిన్ డాక్టరు ఎస్ ధీరజ్ బాబు, జనరల్ సర్జన్ డాక్టరు ఎస్ విజయ్ కుమార్, పెడియాట్రిక్స్ డాక్టరు వై. హరికృష్ణ ప్రసాదు,జనరల్ డాక్టరు కె. సౌమిత్ర పల్లవ తదితరులు 207మందికి ఇసిజి, షుగర్, బిపి, యూరిక్ యాసిడ్, నరాలు పాదాల స్పర్శ తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు ఈకార్యక్రమంలో శ్రీరామ్ ఆస్పత్రి మేనేజరు దాసరి సుధాకర్ యాదవ్, పిఆర్ఓలు రవి నాగరాజు, మల్లిఖార్జున, పున్నయ్య, సిబ్బంది సేవాసంస్థ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనవరి 6న జరుగు ఆర్డబ్ల్యూఎస్, సిపిడబ్ల్యూఎస్ స్కీం వర్కర్ల యూనియన్ రాష్ట్ర సమావేశ పోస్టర్‌ను ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో గౌవర అధ్యక్షులు వినుకొండ రాజారావు నేతృత్వంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్, ఎస్,సిపి డబ్ల్యు ఎస్ రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, శ్యామ్ కృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు కె. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపి ఉన్నత విద్య రాష్ట్రస్థాయి వారోత్సవ వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వార్షికోత్సవ వేడుకలు 2022-23 స్థానిక అనంతపూర్ గవర్నమెంట్ కళాశాలలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వార్షికోత్స వేడుకలు ఘనంగా జరిగినాయి. వార్షికోత్సవ వేడుకల్లో మన ఒంగోలు కళాశాల, దమచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వం మహిళా కళాశాలకు ఉత్తమ ఎన్ఎపిసి కళాశాలగా అవార్డు లభించింది అలాగని ఉత్తమ ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ పి. కుసుమ కుమారికి ప్రత్యేకంగా అవార్డు వచ్చింది. అంతేకాకుండా మెరిట్ విద్యార్థులైన టి. రూపాసాయి బీకాం కంప్యూటర్ అప్లికేషన్ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో గుర్రం రమ్య బిఎస్సీ ఎంపీసీఎస్‌లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో కుమారి తస్లీమ్ ఆక్వా కల్చర్‌లో రాష్ట్రస్థాయిలో మూడో స్థానం లభించింది.

## ఆర్.వి.నరసయ్య అకాలమరణం బాధాకరం : కదిరి పార్థసారథి



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారిపల్లె గ్రామానికి చెందిన హైదరాబాదు లో స్థిరపడిన వ్యాపారవేత్త రావూరి వెంకట నరసయ్య అకాలమరణం బాధాకరమని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్.వి.నరసయ్య ఆదివారం హైదరాబాదులో మృతిచెందారు. విషయం తెలిసిన కదిరిపార్థసారథి మృతుని నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ రావూరి వెంకటనరసయ్య సమాజంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కలిసిమెలసి ఉండేవారని అంతేకాకుండా హైదరాబాద్ తెలుగు ముత్యాల అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేశారని సమాజాభివృద్ధిలో ఆయన సేవలు మరువలేనివని తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## గ్రూప్ - 2 ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చిన జగన్ ప్రభుత్వం

### దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇటీవల గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చిన జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ కూడా వెంటనే ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. ఆదివారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నీలం నాగేంద్ర రావు మాట్లాడుతు ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ జగన్ ప్రభుత్వంలో ఎండమావిగా మారిందన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత జూలై 2వ తేదీ 2021 సంవత్సరంలో జీవో ఆర్టీ నెంబర్ 181 ద్వారా రాష్ట్రం లోని ప్రభుత్వ శాఖల్లో ఉన్న 1238 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. ఎస్సీ ఎస్టీ లకు ఉద్యోగాలు కానీ సబ్సిడీ రుణాలు కాని ఇవ్వకుండా దళితుల మేన మామ జగన్ ప్రభుత్వం నా ఎస్సీ నా ఎస్టీ నా బిసిలు అంటూ ప్రతి మీటింగ్‌లో దళితులకు కార్యాచరణలే అని కాకమ్మ కథలు చెబుతుందన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే లోపు గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చినట్టే ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ కూడా ఇవ్వాలని దళితుల మేన మామ జగన్‌ను నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళిత అధ్యక్షులు దారా అంజయ్య, తానికొండ ఆనంద్, కాకుమాను రవి, పాలేటి శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అఖిల భారత బిఎస్ఎన్ఎల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒంగోలుశాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ అంజయ్య చేత పతాకావిష్కరణ అనంతరం పెన్షన్ కు మూల కారకులు అయిన డి.ఎస్.నకారా చిత్రపటానికి సీనియర్ కామ్రేడ్ బి.వి సురేష్ కుమార్‌తో పాటుగా పలువురు బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులు మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సభా కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కె. అంజయ్య, బి.వి సురేష్ కుమార్, పి. తిరుపతి స్వామి, కె. వెంకటేశ్వర్లు మిడసల మల్లికార్జునరావు, తదితరులు ప్రసంగించారు.

## సంక్షేమ హాస్టల్‌లో జగనన్న మెనూ ఎక్కడా...?

### విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంక్షేమ హాస్టల్‌లో జగనన్న మెనూ ఎక్కడా...? అని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ప్రశ్నించారు. ఆదివారం ఒంగోలులోని సంక్షేమ హాస్టల్లో మధ్యాహ్నం భోజనానికి పరిశీలించారు. ఎస్టి సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించడానికి వెళ్లి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని సంక్షేమ హాస్టల్లో నోటీసు బోర్డులోనే జగనన్న నేను ఉంది తప్ప విద్యార్థులకు సక్రమమైన భోజనం అందట్లేదని 70 మంది విద్యార్థులకు రెండున్నర లీటర్ల పెరుగు జగనన్న మెనూ ప్రకారం విద్యార్థులకు పెట్టాలంటే రూ.100లు ఖర్చు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు 1800 ఇస్తుందని ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 1400 ఇస్తుందని కనీసం విద్యార్థులకి ఆహారం పెట్టడానికి ఆ డబ్బులు సరిపోవని అని విద్యార్థులు అన్నారు. జగనన్న పాదయాత్రలో ప్రతి సంక్షేమ హాస్టల్లో సన్న బియ్యం అమలు చేస్తానని ఇప్పటికి చెప్పి నాలుగున్నర సంవత్సరమైనా ఏ సంక్షేమ హాస్టల్లో కనరాలేదని నాడు నేడుతో పాఠశాలలో కాదు సంక్షేమ హాస్టల్లో బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి చేసిన నగర అధ్యక్షుడు కరుణాకర్ ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణ పూర్ణ, గణేష్, కార్తీక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవాలయం వార్షికోత్సవం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లమూరు గ్రామంలో బేతపూడి కుటుంబం కులదేవత శ్రీనాగారపమ్మ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ నాగారపమ్మ దేవత ఆలయాన్ని ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకొని పూజలు చేశారు. బేతపూడి కుటుంబం వారు, దద్దాల కుటుంబం వారు, గ్రామంలోని భక్తులు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యంగా తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ కోర్కెలను అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతపూడి బ్రహ్మేశ్వర రావు, బేతపూడి బ్రహ్మంజి, బేతపూడి రామారావు, పాలడుగు చిరంజీవి, గుంటుపల్లి కిరణ్ కుమార్, బొల్లిపల్లి హనుమంతరావు, బోడపాటి బ్రహ్మేశ్వర రావు, బేతపూడి రామచంద్రయ్య దంపతులు శ్రీనాగారపమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రతీ కార్యకర్త నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి కార్యకర్త నాయకత్వ లక్షణా లను అలవర్చుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం సిపిఐ ఒంగోలు డివిజన్ పరిధిలోని శాఖ కార్యదర్శుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈశ్వ రయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న రాజకీయ సమీకరణా లను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా గమనిస్తూ, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ డ్వాక్రా రంగంలో, వ్యవసాయ రంగంలో, వ్యవసాయ కార్మిక రంగంలో పార్టీ పట్టు సాధించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం ద్వారా ప్రజల్లో నాయకుడిగా గుర్తింపు పొందాలన్నారు. ప్రతి సమస్య పైన కార్మికులకు అవగాహన కలిగి ఉండాలి అన్నారు. సిపిఐ సంతనూతలపాడు నియోజకవర్గం కార్యదర్శి నల్లూరి మురళి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామకృష్ణ, ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గ పరిధిలోని శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అందుల పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: లోకానికి ప్రేమ సందేశమే క్రిస్మస్ పండుగ అంతరార్థమని ప్రముఖ సంఘ సేవకులు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. ప్రపంచం అంతటికీ లోక రక్షకుడు ఏసుక్రీస్తని, ఆయన ప్రేమ, దయ, శాంతి, కరుణ సందేశాన్ని లోకానికి అందించారన్నారు.ఏసు ప్రభువు చెప్పి నట్లు సమాజంలో శాంతి, సహనంతో మానవులు మెలగాలని పిలుపు నిచ్చారు. రావి ఆంజనేయులు వీధిలో ఉన్న గుడ్ న్యూస్ మినిస్ట్రీ అందుల పాఠశాలలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఫ్రాన్సిస్ మాణిక్యమ్మ జ్ఞాపకార్థం ఆశాజ్యోతి, కవిత యువ రాజ్, బ్లెస్సీల ఆధ్వర్యంలో జరిగినది. ముఖ్య అతిథిగా దోస్త్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అంద విద్యార్థులకు నూతన వస్త్రాలు, కేకు కటింగ్, భోజనం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు మోహన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ ని ప్రారంభించారు. ఈ బ్రాంచ్‌కు ఏడుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంతనూతలపాడు బ్రాంచ్ చైర్మన్ గా శనగల. వెంకటరమణ, వైస్ చైర్మన్ గా శ్రీకొల్లి ధనలక్ష్మిలను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు బీవీ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ట్రెజరర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సివి వెంకటేశ్వర్ రెడ్డి, తహ సీల్దార్ పి.మధుసూదన్ రావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి, మండల పరిషత్ ఏఓబిఎస్వి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవలు చేయడం మహా భాగ్యమని ఇండియన్ క్రెస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సేవలు అందించాలని పరిశీలకులు కోరారు. మూడు సంవత్సరముల పాటు నూతన కమిటీ బాగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.

## అగ్ని ప్రమాద, తుఫాను బాధితులకు సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ సాయం




నగరం, మేజర్‌న్యూస్: మండలం లోని మీసాల వారి పాలెంలో నివసిస్తున్న యానాది సంఘంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు యానాది కుటుంబాల వారితో పాటు సంఘంలోని మొత్తము 31 కుటుంబాలకు స్థానిక సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిని రవి ప్రదీప్ బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలు, గోధుమపిండి, బంగాళదుంపలు మరియు వంట నూనె ప్యాకెట్ లు తో కూడిన సహాయ కిట్టులు పంపిణీ చేశారు. ఆదివారం పంపిణీ కార్యక్రమం లో రవి ప్రదీప్ పాల్గొని మాట్లాడుతూ తీర ప్రాంతంలో ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాను వలన ప్రధానంగా సమాజంలో చేతివృత్తుల పైన ఆధారపడి బ్రతుకులు సాగిస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన యానాది కులస్తులు అత్యధికంగా నష్టపోవడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలో ఇబ్బందులు పడిన కొంతమంది యానాది కుటుంబాలకు ఈ సహాయ కిట్టులు అందజేస్తున్నామని, మీసాల వారి పాలెంలో మూడు కుటుంబాలు సర్వస్వాన్ని హరించి వేసిందని తమ సంస్థ ద్వారా సహాయం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యానాది మహానాడు బాపట్ల జిల్లా అధ్యక్షుడు, సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ కొమరగిరి నాగేశ్వరరావు, రేపల్లె మండల సిఫార్డు సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ పెట్ల మరియ, జ్యోతి, ప్రోగ్రాం ఆర్గనైజర్ కట్టుపల్లి చారుశీల, యానాది సంఘ పెద్దలు మల్లెల శ్రీనివాసరావు, ఇండ్ల సాంబయ్య, నంబూరి వెంకటేశ్వరమ్మ, ఇతర సంఘస్తులు మరియు సంస్థ కోఆర్డినేటర్ అడుసుమల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 25మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ లోకి చేరిక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, ముత్తయపాలెం పంచాయతీ, చింతవారిపాలెం గ్రామానికి వైసిపీకి చెందిన 25మంది వైసిపీ కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ జాన్ వేస్లీ, కాగిత జోసప్ ఆధ్వర్యంలో ఆది వారం బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చే తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లో చేరారు. తెలుగుదేశం పార్టీ విధి, విధానాలు నచ్చి పార్టీ లో చేరటం జరిగిందని, తెలుగు దేశం పార్టీ గెలుపు కోసం సమిష్టి గా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయ కులు తోట నారాయణ,ముక్కామల సాంబశివ రావు, మోదుగుల శంకర్ రెడ్డి,మద్దాల ముసలయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు,కావూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 21న జగన్ పుట్టినరోజు వేడుకలు

**- జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. జగన్ జన్మదినం పురస్కరించుకొని దర్శిలోని తమ స్వగృహంలో సెమీ క్రిష్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది తమ కుటుంబం సెమీ క్రిష్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెమీ క్రిష్మస్ సందర్భంగా నియోజకవర్గంలోని పాస్టర్‌లకు బట్టలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని సుమారు 550మంది పాస్టర్లకు బట్టలు పంపిణి చేస్తామన్నారు. నియోజకవర్గం లోని పాస్టర్లు, వైకాపా నాయకులు పాల్గొనాలని కోరారు.

# ఎపిపిఎస్సి గ్రూప్ - 1, 2 ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత శిక్షణ: బి.అర్జునరావు



బాపట్ల,మేజర్‌న్యూస్: ఎపిపిఎస్సి గ్రూప్ -1 & గ్రూప్-2 రిక్రూట్మెంట్ ప్రిలిమినరీ పరీక్షల ఉచిత శిక్షణలకు ఉమ్మడి గుంటూరు మరియు ప్రకాశం జిల్లాలకు చెందిన అర్హులైన వెనుకబడిన తరగతులు (బి.సి.) షెడ్యూల్ కులాలు (ఎస్ సి ) మరియు షెడ్యూల్ తెగలకు (ఎస్ టి) చెందిన అభ్యర్థులు, ఆంధ్ర ప్రదేశ్ స్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్, గుంటూరు మరియు ప్రకాశం జిల్లాల వారికి దరఖాస్తులు పంపవలసిం దిగా, బాపట్ల జిల్లా బి.సి. వెల్ఫేర్ &సాధికారత అధికారి, బి. అర్జునరావు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.గ్రూప్-2 కు ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుందని, 60 మంది అభ్యర్థులకు ఈనెల 27వ తేదీ నుండి 50 రోజులపాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్ మరియు స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయబడుతుందని, అలాగే గ్రూప్ -1 (ఉమ్మడి గుంటూరు జిల్లా వారికీ మాత్రమే) కు అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుందని, 60 మంది అభ్యర్థులకు జనవరి నెల 5వ తేదీ నుండి 60 రోజులపాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్ మరియు స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయ బడుతుందని తెలిపారు. అభ్యర్థుల యొక్క ఎంపిక విధానము డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ప్రాతిపదికపై ఎంపిక చేయడం జరుగు తుందని తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు 10వ తరగతి మార్క్స్ లిస్టు, డిగ్రీ మార్క్స్లిస్టు, కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము( తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.1,00,000/- లోపు మాత్రమే), ఆధార్ మరియు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి గ్రూప్-2 కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఈనెల 22వ తేదీలోగా మరియు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల ఉచిత శిక్షణ కావలసిన అభ్యర్థులు ఈనెల 31వ తేదీ లోగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని అభ్యర్థులు రాజా గారి తోటలోని బీసీ స్టడీ సర్కిల్, గుంటూరు కార్యాలయానికి & ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని అభ్యర్థులు ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న గవర్నమెంట్ ఆఫీస్ కాంప్లెక్స్ లో బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయానికి దరఖా స్తు చేసుకొనవలసి ఉంటుందని, ఇతర వివరాలకు ఉమ్మడి గుంటూరు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 08632 358071 మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలు బీసీ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 08592-231232, 9989285 530, 8985090926 కు సంప్రదించగ లరని, బాపట్ల జిల్లా బి.సి. వెల్ఫేర్ & సాధికారత అధికారి, బి. అర్జునరావు తెలిపారు.

# రాష్ట్ర అధ్యక్షులును కలిసిన రాష్ట్ర కార్యదర్శి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన చేనేత ముద్దుబిడ్డ గంజి చిరంజీవి ని ఆదివారం చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టేం శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టేం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేనేతలను రాజకీయంగా ఆర్థికంగా ఆదుకుంటూ సముచిత స్థానం కల్పిస్తున్నారని ఆయన రుణాన్ని చేనేత బిడ్డలందరూ తీర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. గతంలో ఏ పార్టీ కూడా ఇంతటి సముచిత స్థానాన్ని చేనేతలకు కల్పించలేదని మన పట్ల ఇంతటి ప్రేమను చూపుతున్న జగనన్నకు అందరం తోడుగా ఉండి చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడుపుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని పట్టేం తెలిపారు. చేనేత సామాజిక వర్గాన్ని అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జొన్నాదుల నాగరాజు, రేపల్లె ప్రాంత పద్మశా లీయ సంఘీయులు వంగర కిరణ్ కుమార్, పులిపాటి నటరాజు, పట్టేం లీలాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా సమక్షంలో జనసేన పార్టీలో చేరికలు



కంభం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇంఛార్జి బెల్లం కొండ సాయిబాబు సమక్షంలో తురిమెళ్ళ గ్రామం నుండి పది కుటుంబాల యువకులు జనసేన పార్టీలో చేరడం జరిగింది. తురిమెళ్ల గ్రామంలో జనసేన పార్టీ కోసం పని చేసి జనసేన పార్టీ విజయానికి కృషి చేస్తామని యువకులు హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుత రాజకీయాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే నిరుద్యోగ సమస్య తీరుతుందని, గ్రామ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు, కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి లోకేష్, బేస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధుసూదన రెడ్డి, దుమ్మని చెన్నయ్య, తురిమెళ్ళ గ్రామ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: అంగన్వాడీ వర్కర్ల వేతనాలు పెంచుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ విమర్శించారు.ఆదివారం అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమానికి ఆమె తమ మద్దతు ప్రకటించారు.దీక్షా శిబిరాన్ని సందర్శించి అంగన్వాడీలతో కలసి ధర్నాలో కూర్చున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలు అవలంబిస్తున్నదన్నారు.ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా కేంద్రాల తాళాలు పగలగొట్టి వేరొకరితో కేంద్రాలు నడిపించాలని చూడటం దుర్మార్గమైనచర్య అని ఆమె తెలిపారు. గత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించిందన్నారు. ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హక్కులను కాలరాస్తూ, సమస్యలను పక్కదారిని పట్టిస్తూ, చేస్తున్న ఆందోళనలను తొక్కి పారేస్తున్నారన్నారు.ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం త్వరలో చెబుతారని అనురాధ హెచ్చరించారు. ఉపాధ్యాయులు లేకుండా పాఠశాలలు,చోదకుడు లేకుండా ఆర్టీసీ వాహనాలు ప్రభుత్వం నడపగలదా అని ఆమె ప్రశ్నించారు.ప్రభుత్వం నిరంకుశ ధోరణిని విడనాడి అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆమె తెలిపారు.ఈమె తోపాటు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మోపిదేవిని మోసం చేసింది నాయకులా కార్యకర్తలా....

రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు వెన్నంటే ఉండి మోసం చేసింది నాయకులేనని నియోజకవర్గంలో చర్చలు ప్రారంభమయ్యాయి ఎంతో సుదీర్ఘ రాజకీయ అనుభవం అందరితో కలిసిమెలిసి పలకరించే వ్యక్తికి ఇంఛార్జి పదవి కాదని వేరే వ్యక్తికి ఇవ్వడంతో కార్యకర్తల్లో ఆందోళనలు ప్రారంభమయ్యాయి. ఇటీవల మోపిదేవికి కాకుండా వేరే వ్యక్తికి ఇంచార్జ్ పదవి కేటాయించడం పట్ల వివిధ పదవులు అనుభవిస్తున్న ప్రతి నాయకులు రాజీనామా చేసామని ప్రకటనలు ఇచ్చారే కానీ వాటిని కేంద్ర రాష్ట్ర పార్టీ కార్యాలయానికి తీసుకువెళ్లి అక్కడ బాధ్యులుగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డికి గాని విజయసాయిరెడ్డి గాని ఇచ్చి ఉంటే వారు సీటు గురించి మన బలం గురించి ముఖ్యమంత్రి వద్ద చర్చించే వారని కానీ మన నాయకులు అలా చేయకపోవడం పట్ల కార్యకర్తల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి కొందరు కార్యకర్తలు అయితే బాహాటంగానే విమర్శిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009వ సంవత్సరంలో నూతనంగా ఏర్పాటు అయిన రేపల్లె నియోజకవర్గం లో అప్పుడు గెలిచిన మోపిదేవి 2014,2019లో ఎందుకు ఓడిపోయారు దానికి కారణం నాయకులేఅని ప్రజలకు అందించాల్సిన తాయిలాలు కూడా వారికి చేరవేయడంలో నాయకులు పూర్తిగా విఫలం అవడంతో మోపిదేవి ఓటమిపాలయ్యారని కరుడు గట్టిన అభిమానులు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో మోపిదేవి వెంటనే ఉంటూ ప్రత్యర్థి దగ్గర డబ్బులు తీసుకున్నారని అనేక సందర్భాలలో మోపిదేవి ఆవేదన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మండలం లోనూ ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్ పార్టీ నాయకులే అధికారంలో ఉన్న సర్వేలలో ఎందుకు మోపిదేవికి వ్యతిరేకంగా వచ్చిందని దానికి కారణం నాయకులు కాదా అని ప్రశ్నిస్తున్నారు. తనకు ఓటు వేయకపోయినా వారి అవసరాలకు గుర్తించి సహాయం కోసం వచ్చిన ఎవరిని కూడా మోపిదేవి తిప్పి పంపిన దాఖలాలు లేవని అలాంటి మంచి వ్యక్తికి ద్రోహం చేయాలనే ఆలోచన నాయకులకు రావడం వారి రాజకీయ అవివేకానికి నిదర్శనం అన్నారు.

**మోపిదేవికి అధిష్టానం అగ్రస్థానం**

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు రేపల్లె ఇంఛార్జి పదవి కేటాయించకపోయిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోపిదేవిని ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెనర్ గా వాడుకోవడానికి ప్రణాళికను సిద్ధం చేశారు. అంతేకాకుండా 2026 సంవత్సరం వరకు రాజ్యసభ పదవీకాలం ఉంది 2026 సంవత్సరంలో నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది తద్వారా ప్రస్తుత రేపల్లె నియోజకవర్గం రెండు నియోజకవర్గాలుగా ఏర్పాటు కానుంది ఇప్పుడు కాకపోయినా 2029 లో నైనా ఎమ్మెల్యే సీటు మోపిదేవికి కేటాయించడం ఖాయం.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం అయ్యప్పస్వామి దేవాలయంలో మాల ధరించిన స్వాములకు అందించే చద్ది కార్యక్రమం 25 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ,గణ పతి ,సుబ్రమణ్యం, శివపార్వతులు ,వెం కటేశ్వర స్వామి, దుర్గమ్మ అమ్మ వార్లకు శవనం వెంకటేశ్వరరెడ్డి ,రాజ్యలక్ష్మి దంపతులు అష్టోత్తర శతనామావలి పూజలు నిర్వహించారు. అనంతరం పడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పెనుమేత్స శ్రీనివాసరాజు ,గాజుల శ్రీనివాసరావు, అట్ల వేణు మోహన రెడ్డి తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

## మేస్త్రి బాషా కుటుంబానికి సాయం



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అర్బన్ కాలనీలో నివసిస్తున్న భవన నిర్మాణ కార్మికుడు కమిటీ సభ్యుడు బాషా మేస్త్రి (మిరిండా) గత సోమవారం చనిపోయిన విషయం తెలిసిందే. బాషా (మిరిండా )మేస్త్రి కుటుంబానికి సహాయార్థంగా ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు అందరూ కలిసి వారి కుటుంబానికి రూ.50,500లు ఆర్థిక సహాయం అందించారు. వారి ఇంటికి వెళ్లి సంతాపం తెలియజేశారు. యూనియన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అందరూ యూనియన్‌లో చేరి సభ్యత్వం కట్టుకోమని ఈ సందర్భంగా కార్మికులను కోరారు.

## నవరసాలతో స్వామి వారికి అభిషేకం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రేష్ట భారతి స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా మొదటిరోజు ఆదివారం స్వామివారికి నవరసాలతో అభిషేకం నిర్వహించారు.అభిషేక పూజలో ఆత్మూరి వాలేశ్వరరావు -భవాని దంపతులు పాల్గొనగా అధిక సంఖ్యలో మహిళలు వి చ్చేశారు.ఈ కార్యక్రమాలను మాటూరు లక్ష్మీ సుజాత,కోట సంధ్యారాణి,ఆత్మూరి భవానీలు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు స్వామివారికి ప్రభాత సేవ,విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించబడతాయన్నారు. బూర్లే రాజేశ్వరిచే తిరుప్పావై- పాశురములపై ప్రవచనం నిర్వహించబడుతుందన్నారు.వల్లూరి చరణ్ సాయిశర్మ చే విశేష పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన చేరెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి గిద్దలూరు పట్టణంలోని ముత్తుముల భాస్కర్ రెడ్డి కల్యాణ మండపంలో జరిగిన శీలం వారి వివాహ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సమన్వయకర్తకు ఘన స్వాగతం

- ఘనంగా అశోక్ బాబు పుట్టినరోజు వేడుకలు
- పేదలకు దుప్పట్లు పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన బాధ్యతలను, తూచా తప్పకుండా అమలు జరిపి, వేమూరు నియోజకవర్గం లోని ప్రజల కు చేరువలో ఉంటానని వేమూరు నియోజకవర్గం వైసీపీ నూతన సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు అన్నారు.శనివారం రాత్రి భట్టిప్రోలు మండల సరిహద్దు నుండి వేమూరు నుంచి వస్తున్న వరికూటి అశోక్ బాబును భట్టిప్రోలు గ్రామ పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలుకుతూ భట్టిప్రోలు కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజును బస్టాండ్ సమీపంలో ఎస్టీ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్ చేసి,అనంతరం పలువురు ఎస్ టి లకు దుప్పట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ తనపట్ల ప్రేమాభిమానాలు చూపిన ప్రజలందరికీ రుణపడి ఉంటానన్నారు.నిత్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల శ్రీనివాసరావు,భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణమయి చన్నయ్య,ఉపసర్పంచ్ బూర్లె రామ ప్రసాదు,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుందేటి రమేష్,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పప్పులగ్రేట్ అరుణ శాస్త్రి,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం,నాయకులు జల్లి జోషికాంత్,పడమటి శ్రీనివాసరావు, పలువురు. పంచాయతీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జనరంజక పాలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు చేసుకుని ఆర్థిక ఎదగాలని ఎమ్మెల్యే బుర్ర మధు సూదన్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఆదివారం మండలంలోని మోటుపల్లి పాపాయిపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వివిధ పథకాల రూపంలో ప్రజలకు చెందిన సంక్షేమ పథకాల లబ్ధిని గడపకు వెళ్లి లబ్ధిదారులకు వివరించి వారికి పథకాల బుక్లెట్లో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్య ఇచ్చిందని ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడంతో పాటు పేదరికం ఉన్నత విద్యకు అడ్డుకాకూడదని భావించి విద్యార్థుల కుటుం బాల కు తోట్పాటుగా పాఠశాలలో చదువుకునే వారికి అమ్మ ఒడి విద్యాదేవైన పథకాలతో ఆర్థిక సహాయం అంది స్తుంద న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నవరత్నాల పథకాల పేరుతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంది స్తున్నారు. ముఖ్యంగా చేయూత చేదోడు ఆసరా మహిళ లకు మూడు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మహిళలకు దక్కేలా చేస్తున్నారన్నారు. త్వరలో ప్రభుత్వం వసతి దీవెన విద్యా దీవెన ఆసరా నగదు ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మోటుపల్లి పాపపల్లి వచ్చిన ఎమ్మెల్యే బుర్ర నాయకులకు గ్రామస్తులు పూలు హారతులతో ఘన స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, ఎంపీటీసీ సభ్యులు వెంకట గురయ్యా, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగల్ విండో చైర్మన్ కాకర్ వెంకటేశ్వర్లు, ఆరెకటిక రాష్ట్ర చైర్మన్ దాదా కుమార్, లక్ష్మి, ముదిరాజ్ రాష్ట్ర సభ్యులు కే.పద్మా వతి, వైఎస్ఆర్సిపి నాయకులు వై.నాగూర్, వెంకటరామ య్య, గంజి రవీంద్ర, నాని, మేడం ఆదిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సేవేలోనే పరమార్థం



దర్శి, మేజర్‌న్యూస్: సమాజంలోని తోటి వారికి సేవ చేయుటలో, సహాయపడుటలోనే పరమార్థం ఉందని తోటి వారికి సహాయ పడే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవార్చుకోవాలని ఉపాధ్యాయ దంపతులు నేరెళ్ల జాన్, శిల్ప కుమారి అన్నారు. మండలంలోని కట్ట సింగన్న పాలెంలో వితంతువు లకు ఆదివారం జాన్, శిల్ప దంపతులు బట్టలు పంపిణీ చేశారు. ఆగ్రామానికి చెందిన 20మంది వితంతువు లకు రాబోయే క్రిస్మస్ సందర్భంగా బట్టలు పంపిణీ చేశారు. పాస్టర్ ఇజ్రాయేలు ప్రార్థన చేసి జాన్, శిల్ప దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటయ్య, అబ్బులు, రాయల, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు,అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షుబ్లి ఆదేశాల మేర అయ్యప్ప దీక్ష పరులైన స్వాములకు ఆదివారం అయ్యప్ప దేవాలయంలో సద్ది ఏర్పాటు చేశారు.మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి(ఎం హెచ్ పి ఎస్)సేవా కార్యక్రమాల్లో భాగంగా భట్టిప్రోలు మండల ఎం హెచ్ పి ఎస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం లో 70 మంది అయ్యప్ప స్వామి దీక్షాపరులకు సద్ది ఏర్పాటు చేయడం జరిగింది.ముస్లిం పెద్దలలో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఎంతో భక్తితో,కఠినమైన అయ్యప్ప స్వామి దీక్షమాల ధరించడం అభినందనీయమని,ఏ మతంలో అయిన,ఏదీక్ష చేపట్టినా,ఏ నియమాలు పాటించినా అది సర్వమానవవాళి సంక్షేమం కోసమే అని,ఇదే విధంగా ఒకరి సంప్రదా యాన్ని మరొకరు గౌరవించుకుంటూ,సోదరభావంతో మెలగడమే ఈ దేశ గొప్పతనమని తెలిపారు.ఆలయ గురుస్వామి జ మల్లికార్జున్ మాట్లాడుతూ దాదాపు రెండు నెలల పాటు ఎంతో భక్తి తో అయ్యాప్ప దీక్ష చేపడతా మని,ఇటువంటి సమయంలో దాతల సహకారంతో సోదరభావంతో, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా మండల ఎం హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమ ని,ఇటువంటి కార్యక్రమం నిర్వహించినందుకు మండల ఎం హెచ్ పి ఎస్ కమిటీ సభ్యులకు,అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సోదర భావాన్ని,సేవా కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ఎం హెచ్ పి ఎస్ అధ్యక్షులు జానాబ్ ఫరూక్ షుబ్లి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్,ఉపాధ్య క్షులు ఇర్ఫాన్,సోహెల్,జాయింట్ సెక్రటరీ లు కరిము ల్లా,సమీర్, ట్రెజరర్ బషీర్,హాఫిజుల్లబెగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరు రోజుల నుండి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యల పరిష్కరించండి అని మొరపెట్టుకున్నప్పటికీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డ్యూటీ అమలు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా మార్చాలని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, జీతంలో సగభాగం పెన్షన్‌గా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నేతలు కే.శ్రీదేవి, ఎల్.బాల కోటమ్మ, దార్ల వెంకట రమణ, ఎస్. నారా యణమ్మ, మార్తమ్మ, ప్రవీణ పాల్గొన్నారు.

# భక్తులకు ముక్తి మార్గం ధనుర్మాసం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని కురిచేడులో కలిసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయం నందు ఆదివారం ధనుర్మాస కార్యక్రమాలను అర్చకులు శ్రావణ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం నాడు తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తం నందు స్వామివారి పారాయణం మొదలెట్టి గోదాదేవి వ్రతం, విష్ణుమూర్తి పారాయణం ప్రారంభించారు. ఈ వ్రతంలో ఆలయ అనువంశ ధర్మకర్త సూర వెంకట సుబ్బయ్య గుప్త, భార్య సాయి కుమారి దంపతులు, వ్రత పారాయణం చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రావణ్ కుమార్ శాస్త్రి ధనుర్మాస విశిష్టత వివరిస్తూ మార్గశిర మాసంలో గోదాదేవి వ్రతం అనుసరించిన వారు లక్ష్మీదేవి కృపకు పాత్రులు అవుతారని అష్టసిద్ధులు ఆ కుటుంబానికి ఉంటాయని తెలిపారు. ఈ మాసమంతా దేవదేవుడైన విష్ణుమూర్తి పారాయణం చేస్తూ ఎవరైతే భక్తిశ్రద్ధలతో ఉదయ సంధ్య సమయంలో పూజలు, జపాలు, చేస్తూ స్వామివారి ద్వేసాలో ఉన్నవారికి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉంటారని ఆయన తెలిపారు. ఉదయాన్నే పూజ చేసి బాల భోగం చేస్తారని, మాసమంతా విష్ణు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తూ సంక్రారాత్రి ముందు రోజు భోగితో ముగుస్తుందని అందరూ ఈ మాసంలో దేవదేవుడైన విష్ణుమూర్తిని భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆయన తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాల ప్రకటించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. జె పంగులూరు మండలం రామకూరు గ్రామంలో రాయిని శ్రీనివాసరావు శ్రీమతి రంగమ్మ దంపతుల కుమారుని వివాహ



వేడుక(రిసెప్షన్ )సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులు భాను, సాయి శ్రీ వైష్ణవి 'లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ముప్పవరం గ్రామ వాస్తవ్యులు నాగభైరు శివయ్య(లేటు) సౌజన్య దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై అజయ్, శ్రావ్య లను ఎమ్మెల్యే రవికుమార్ ఆశీర్వదించి శు





భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గొట్టిపాటి కాజా స్వామి, గరిమిడి జగన్మోహన్రావు, పలువురు పాల్గొన్నారు. కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం గ్రామంలో నాదెండ్ల కృష్ణయ్య శ్రీమతి సుబ్బాయమ్మ దంపతుల మనుమరాలి వివాహం పురస్కరించుకొని ఎమ్మెల్యే గొట్టిపాటి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అద్దంకి పట్టణంలోని 14వ వార్డులో తోపూరి అంజయ్య శ్రీమతి రామాంజమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుక(రిసెప్షన్)కు గొట్టిపాటి రవికుమార్ హాజరై నవ దంపతులు అజయ్ కుమార్,రమ్య లకు ఆశీస్సులు తెలిపారు

## దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలోని డ్రామా వారి పాలెం కు చెందిన డ్రామా వెంకటేశ్వర్లు మాతృమూర్తి నరసమ్మ దశదినకర్మ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.



## అయ్యప్పనామస్మరణతో మారుమ్రోగిన 'బూచేపల్లి నివాసం'





- కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ
- పూజ కార్యక్రమాలల్లో పాల్గొన్న 'బూచేపల్లి' కుటుంబ సభ్యులు
- అలరించిన అయ్యప్పనామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలు
- భారీగా తరలివచ్చిన సర్వదీక్షాస్వాములు

చీమకుర్తి, మేజర్న్యూస్ః స్వామియే శరణం అయ్యప్పా....శరణం శరణం అయ్యప్పా....స్వామి శరణం అయ్యప్పా అంటూ అయ్యప్పస్వామి నామస్మరణతో ఆదివారం రాత్రి చీమకుర్తిలోని "బూచేపల్లి గృహం" లో మారుమ్రోగింది. జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి ఆధ్వర్యంలో వారి గృహంలో శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భారీ సంఖ్యలో అయ్యప్పస్వాములు, భవానీ స్వాములు, గోవిందస్వామలు సర్వ దీక్షా స్వామలు పాల్గొన్ని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అర్చకులు కోటేశ్వర శర్మ, రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో శ్రీ గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామి, కనకదుర్గ అమ్మవారు, వెంకటేశ్వరస్వాములకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి, బూచేపల్లి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి మందిరం ముందు 18 మెట్లను వివిధ పూలతో అలంకరించి దీపాలు వెలిగించారు.

## జగన్పాలనలో ప్రజలు అవస్తలు పడుతున్నారు: నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్న్యూస్: కందుకూరు పట్టణంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 24, 25 వార్డుల పరిధిలోని ఎర్రవడ్డిపాలెం, గుర్రంవారిపాలెం ఉత్తరం వైపు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి టిడిపి మినీమేనిఫెస్టో వివరిస్తూ కరపత్రాలు, షూరిటీ బాండ్లను స్థానికులకు అందజేశారు. ప్రధానంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నాగేశ్వరరావు వెంట నడుస్తూ, ఇంటింటికి వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో కందుకూరు పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలకు ఎలాంటి పాలన అందిస్తామో వివరిస్తూ, సమస్యల పరిష్కారానికి హామీలు ఇచ్చారు. నాలుగున్నరేళ్ళ వైసిపి పాలనలో, పట్టణంలో జరిగిన అవినీతి అక్రమాలు, ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను స్థానికులకు నాగేశ్వరరావు గుర్తుచేశారు. వాటిలో ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలన్నారు. మరోసారి జగన్ అధికారంలోకి వస్తే, రాష్ట్రం పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడానికే కష్టంగా ఉంటుందని, ముఖ్యంగా అనేక వర్గాల ప్రజలు ముందుగానే భయపడి పోతున్నారని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు మదిరి మధు, గుర్రం మాల్యాద్రి, శ్రీపతి మురళీకృష్ణ,పి.బీమా, మదిరి వెంకటేశ్వర్లు, షేక్ ఖాజావలి, వీరబ్రహ్మం, కొండలరావు, బ్రహ్మయ్య, శీను, నరసింహ, గుర్రం మల్లికార్జున, కిషోర్, శంకర్, మురకొండ రామారావు, నవులూరి కొండయ్య, అబ్బూరి ప్రసాద్, పెంట్రాల సుబ్బారావు, చిట్టాబత్తిని మాలకొండయ్య, నాయకులు నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, వడ్డెళ్ల రవిచంద్ర, షేక్ మున్నా, చుండూరి శీను, షేక్ సలాం, సయ్యద్ జియావుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు తొలగించకపోయిన అసత్య ప్రచారం చేస్తున్నారు: వైకాపా



కందుకూరు, మేజర్న్యూస్: ఓట్లు తొలగించకపోయిన వైకాపా వర్గీయులు ఓట్లు తొలగిస్తున్నారని టిడిపి వాళ్లు అసత్య ప్రచారం చేస్తున్నారని కందుకూరు మండల వైకాపా నాయకులు అన్నారు. ఆదివారం వైకాపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కందుకూరు రూరల్ జెసిఎస్ కో ఆర్డీనేటర్ చీమలరాజ మాట్లాడుతూ వైసిపి నాయకులు ఓట్లు తొలగిస్తున్నారని టిడిపి అంటున్నారు అది అబద్ధం, ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. పలుకూరులో చనిపోయిన వ్యక్తిపేరిట ఫామ్7 పెట్టారని అంటున్నారు. చనిపోయిన వ్యక్తిద్వారా దరఖాస్తుచేస్తే చెల్లదన్న విషయం తెలియదా అన్నారు. ఎమ్మెల్యే అభివృద్ధి చేయలేదని అంటున్నారు 2014నుంచి 2019 వరకు వాళ్లు ఏమిఅభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. టిడిపి వాళ్లయే డబుల్ ఎంట్రీలు ఉన్నాయి. పట్టణ అద్యక్షుడు రఫీ మాట్లాడుతూ తుఫాను సమయంలో సేవలు చేశాము. మున్సిపల్ వాహనం చెడిపోవడంతో ఒక్కరోజు మాత్రమే నీటి సరఫరా జరగలేదు 6 రోజులు జరగలేదని ప్రచారం చేస్తున్నారు. ఎమ్మెల్యే వలనే పోర్టు, రోడ్లు వచ్చాయని అన్నారు. వైకాపా జెండాలు ఉన్న చోట టిడిపి జెండాలు కట్టి తగాదాలు పెట్టేందుకు చూస్తున్నారు. జెసిఎస్ కో ఆర్డీనేటర్ ముప్పవరపు కిషోర్మాట్లాడుతూ టిడిపి బిఎల్ఏ ఓట్లు తొలగించాలని అధికారులను ఒత్తిడి చేస్తున్నారు. అలాగే బిఎల్ఓను ఓట్లు తొలగించాలని ఒత్తిడి చేస్తున్నారు. అభివృద్ధి ఎమ్మెల్యే మహీధర్రెడ్డితోనే ఈ నియోజకవర్గంలోని కొనసాగింది. టిడిపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు గంగవరపు వెంకట్రావు, వైకాపా నాయకులు షేక్ మహబుబ్బాషా,గంగిరెడ్డి, పాశంకొండయ్య, నారయ్య, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉంటేనే ప్రజా మనుగడ

**– రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొమ్మలపాటి శ్రీనివాసరావు**

పర్చూరు, మేజర్ న్యూస్: మనమందరం ఆరోగ్యంగా ఉంటేనే సమాజంలో మనుగడ సాధించగలమని రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ప్రెసిడెంట్ కొమ్మలపాటి శ్రీనివాసరావు సూచించారు. రోటరీ క్లబ్ సెంటీనియల్ గుంటూరు ఆధ్వర్యంలో ఆదివారం మండలం లోని పూసపాడు గ్రామంలో ఉచిత మెంగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ కొమ్మలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన వైద్య బృందంచే ఉచిత వైద్య విభిరం నిర్వహించామన్నారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో ఉచితంగా ఈసీజీ, ఎక్సరే, బ్లడ్ టెస్టింగ్తో పాటు ఉచితంగా మందులు కూడా అంద జేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి స్రవంత్కుమార్, డాక్టర్ అనూషా బేగం, డాక్టర్ కరణం హేమంత్, డాక్టర్ శివాజి పాటిబండ్ల తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల్ని జగన్ నట్టేట ముంచారు:అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: మత్స్యకారులకు ఒక్క ఫిషింగ్ హార్బర్ కట్టని జగన్ రెడ్డి తాను మాత్రం రుషికొండలో విలాసవంతమైన భవనం కట్టుకుంటున్నారని స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు.మత్స్యకారులకు జగన్ రెడ్డి అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 8 ఫిషింగ్ హార్బర్లు, 4 జెట్టీలు కడతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్కటి కూడా ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. వందల బోట్లు, వేలాదిమంది మత్స్యకారులు ఉన్న జిల్లాలో మినీ హార్బర్ నిర్మాణం జరపడంలేదు కాని రుషికొండలో రూ 500కోట్లతో విలాస భవనం కట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి తన సలహాదారుల కోసం చేసే ఖర్చులో సగం కూడా మత్స్య కారులకు ఖర్చు చేయ డం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో మత్స్యకారులు ఉన్నారని విషయం కూడా జగన్మోహన్‌రెడ్డి మర్చిపోయారని మత్స్యకార భరోసా (10వేలు) నగదు తీసుకు నేవారు వృద్ధాప్య పింఛన్‌కు అర్హులుకారని చెప్పి వారి పింఛను రద్దుచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మత్స్యకారులకు ఇచ్చే అరకొర సాయానికి కూడా జగన్ ప్రభుత్వం సవాలక్ష కొర్రీలు పెడుతోందని అమ్మ ఒడి తీసుకుంటే మత్స్యకార భృతి ఇవ్వబోమని, ఇతర పథకాలు పొందితే అర్హులు కారని చెబుతూ, కడలి పుత్రుల కడుపు కొడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కుటుంబంలో నలుగురు చేపలవేటకు వెళితే వారిలో ఒకరికే మత్స్యకార భృతి ఇవ్వ డం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. ఇదీకాక, మైదాన ప్రాంత మత్స్యకారుల పొట్టకొడుతున్న జీఓ ఆర్‌టీ నెం.217ను ప్రభుత్వం తీసుకొచ్చి మత్స్యకారులను వృత్తి నుండి దూరం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. మినీ హార్బర్ నిర్మాణం జగన్ హయాంలో పేపర్లకే పరిమిత మైందని ప్రాణాలకు తెగించి సముద్రంపై చేపల వేట సాగించే వారికి జెట్టీ చేపల వేట ఆధారంగా జీవిస్తున్న మత్స్యకారులను సముద్రానికి దూరం చేస్తారా అని ప్రశ్నించారు. ఉవ్వెత్తున ఎగసిపడే అలల్ని సునాయా సంగా ఎదుర్కొనే మత్సకారులు వైసీపీ ప్రభుత్వ అక్రత్యాలకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫిష్ ఆంధ్రఔట్‌లెట్ షాపులు తెచ్చి మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతీశారని మత్స్యకారులకు జగన్ రెడ్డి చేసిన మోసానికి తగిన గుణపాఠం చెప్పేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.





# బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీలో మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ల గ్రామం 39వ డివిజన్ 95వ బూత్‌లో జరుగుతున్న బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్ని టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరిన సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్‌కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలాగా రమేష్, క్లస్టర్ ఇంచార్జి ఇవరం గోవింద్, యూనిట్ ఇంచార్జి మలాగా వెంకట్రావు, పసల శ్రీనివాసరావు, 39వ డివిజన్ టీడీపీ మహిళా నాయకురాలు అరికట్ల సుమతి, 95బూత్ ఇంచార్జి నాటకం శంకర్, మలినేని లక్ష్మీనారాయణ, 96వ బూత్ ఇంచార్జి షైక్ అమానుల్లా, 97 బూత్ ఇంచార్జి కల్లూరి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నగర సెక్రటరీ కందుకూరి వాసు, లత, పద్మా, శాఖమూరి సీతక్క, నాగేశ్వరావు, నరేన్, 41వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పేర్నమిట్ట శ్రీనివాస్ పవన్ కుమార్, ఐటీడీపి బ్రహ్మయ్య, 40,42, డివిజన్ల అధ్యక్షులు చల్ల కృష్ణ, మధు, శ్రీమన్నారాయణ, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# లోక రక్షకుడు యేసుక్రీస్తు

**ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**

**కేక్ కట్ చేసిన ప్రముఖులు, జర్నలిస్టులు, క్యాండిల్ లైట్ సర్వీస్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న పేస్ ఎన్ఆర్ స్కూల్లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో అతిథులుగా ప్రముఖ పారిశ్రామి కవేత్త కంది రవిశంకర్, ఒంగోలు టౌన్ డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, సూర్య దిన పత్రిక ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ గొట్టిపాటి నాగేశ్వరరావు, హాన్స్ ఇండియా దిన పత్రిక బీఎం నరేష్‌లు, ప్రముఖ వైద్యులు డా. జీవన్ దంపతులు హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ముందుగా డాక్టర్ జాలాది మణిబాబు దైవ సందేశం ఇచ్చారు. లోక రక్షకుడు యేసు క్రీస్తు పుట్టుక గురించి సందేశం ఇచ్చారు. తదనంతరం జరిగిన కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు గేరా అజయ్ బాబు అధ్యక్షత వహించారు. సభకు విచ్చేసిన అతిథులు మాట్లాడారు. యేసు క్రీస్తు పుట్టుక గురించి ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ముందస్తుగా ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గేరా అజయ్ బాబుతో పాటు ఉపాధ్యక్షుడు అంగల కుర్తి ప్రసాద్, కార్యదర్శి ఒంగోలు వసంత్ కుమార్, ట్రెజరర్ వేసుపోగు కోటయ్య, సభ్యులు కావూరి ఇమ్మానుయేలు (వెస్పా), మక్కిన రత్నం (బుజ్జి), సర్వేశ్వరరావు, అజయ్, జర్నలిస్టులు, జర్నలిస్టు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా ప్రారంభమైన తిరుప్పావై పాశుర ఉపన్యాస యజ్ఞం



ఒంగోలు, మేజర్‌న్యూస్: అనన్యశేషత్వము, అనన్య భోగత్వము, అనన్య శరణత్వము అందించే దివ్యమైన మంత్ర రాజం తిరుప్పావై పాశురాలు అని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసములు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా ఆనందమయి ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులోని గీతా మందిరంలో తిరుప్పావై ప్రవచనాన్ని ఆయన ప్రారంభించారు. 30 రోజులపాటు ఉపన్యాస యజ్ఞం కొనసాగుతుందని తెలిపారు. ప్రముఖ గాయకులు ఐ. మురళీకృష్ణ, మువ్వా నాగేశ్వరరావు ప్రార్థన గీతాలను ఆలపించారు. ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు ను గీతా మందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు, గ్రంధి పిచ్చయ్య శ్రేష్టి, పేర్ల వామనమూర్తి శిష్యబృందం, గీతా మందిరం భక్త బృందం, కవులు, రచయితలు కే.ఎస్.వి ప్రసాద్, జానకిరామ్, బంతికట్ల వెంకటేశ్వరరెడ్డి, విశ్వమానవ సంక్షేమ సంఘం మస్తాన్ రావు, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణయ్య, సినీ నటులు ఈదుపల్లి శివ, జి.గురవారెడ్డి సూది రమేష్, పాలూరి శివప్రసాద్ తదితరులు సత్కరించారు.

# జనవరి 6న ఆర్డబ్ల్యూఎస్ అండ్ సిపిడబ్ల్యూఎస్ స్కీమ్స్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**సభలో గౌరవ అధ్యక్షులు వినుకొండ రాజారావు పిలుపు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: జనవరి 6న తలపెట్టిన ఆర్డబ్ల్యూఎస్ అండ్ సిపిడబ్ల్యూఎస్ స్కీమ్స్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని గౌరవ అధ్యక్షులు వినుకొండ రాజారావు పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం రామతీర్థంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో చెందిన ఆర్డబ్ల్యూఎస్ అండ్ సిపి డబ్ల్యూ స్కీమ్స్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, యూనియన్ గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు పిలుపునిచ్చారు. సమావేశానికి ముఖ్యఅతిథిలుగా ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించామని, కార్మికుల న్యాయమైన డిమాండ్ ఆంధ్రప్రదేశ్ అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ (ఆప్కాస్)లో చేర్చుటకు అవకాశం కల్పించమని, అలాగే ప్రభుత్వం దళారీ వ్యవస్థ లేకుండా చేసినందువల్ల రాష్ట్రంలో భరోసా లేని ఉద్యోగులంతా ఆప్కాస్‌లో చేర్చారని, అలాగే మా జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలని, కార్మికుల ఆకాంక్షల మేరకు రాష్ట్రస్థాయిలో సమావేశ ఏర్పాటు చేస్తున్నట్లు యూనియన్ నిర్వాహకులు రాష్ట్ర అధ్యక్షుడు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్,ఎస్, సిపిడబ్ల్యూఎస్ యూనియన్ విజయనగరం జిల్లా అధ్యక్షులు రౌతు శ్రీరాములు, కార్యదర్శి ఇప్పలి కృష్ణ, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు నీలాచలం, జాయింట్ సెక్రటరీ రాజు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు రమణ, అనకాపల్లి జిల్లా వినయ్, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు యస్ హేమలత, చౌదరి లక్ష్మి నారాయణ, మరియు 200 మంది వర్కర్స్ పాల్గొన్నారు. సభానంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు వినుకొండ రాజారావుని ఘనంగా సన్మానించారు.

# ఓబయ్యకి నీసా సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన డాక్టర్ జమకాల ఓబయ్యకు నీసాసైంటిస్ట్ ఆఫ్ దిఇయర్ 2023 అవార్డు లభించింది. ఈ మేరకు లక్నోలోని సిఎస్ఐఆర్ నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో నేషనల్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అకాడమీ (నీసా) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయసదస్సులో జమకాలఓబయ్య ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి అమ్రిత్ అభిజాత్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. నేషనల్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అకాడమీ ప్రతిఏడాది పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేసిన అధ్యాపకులను గుర్తించి అవార్డులను ప్రదానం చేస్తుండగా డాక్టర్ జమకాల ఓబయ్యను 2023వ సంవత్సరానికి నీసా సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి ఆచార్య షకీల్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. ప్రస్తుతం డిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓబయ్యకు అవార్డు లభించడం పట్ల పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## టిడిపి కార్యకర్తకు ఆర్థిక సహాయం



పీ.సీ.పల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని లింగన్నపాలెం ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి నాయకులు అత్యాల జేమ్స్ తిరుపతి రుయా వైద్యశాలలో ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య ఆధ్వర్యంలో జేమ్స్ ను పరామర్శించారు. ప్రముఖ వ్యాపారవేత్త కడప ఓబుల్ రెడ్డి రూ.10వేలు, కరణం వెంకటేశ్వర్లు రూ.10వేలు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కోటపాటి రామారావు రూ.10వేలు, మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య సమక్షంలో వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోటపాటి మాల్యాద్రి, ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కోమటిగుంట్ల వీరయ్య, ముప్పవరపు మాచర్ల, గుంటగాని జోసెఫ్, వీరపనేని నాని బాబు, పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఎస్సీ పాలెం ప్రజల కోరిక మేరకు క్రిస్మస్ పండుగ పర్వదినం సందర్భంగా భోజనాల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్యకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మురిగిమ్మి గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొడవటి కంటే జేమ్స్ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ వ్యాపారవేత్త టిడిపి మండల నాయకులు కడప ఓబుల్ రెడ్డి రూ.10వేలు ఆయన సతీమణి కొడవటి కంటే కొండమ్మకు అందజేశారు.

## నూతన సీఐ వెంకటేశ్వర్లును కలసిన యువజన సంఘం నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆవుల వెంకటేశ్వర్లును ఆదివారం ఉదయం సర్కిల్ కార్యాలయంలో మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన యువజన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయవరం రైల్వే స్టేషన్‌లో ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని, పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు సీఐ వెంకటేశ్వర్లు ను కోరారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లును కలిసిన వారిలో యువజన సంఘం నాయకులు శాసనాల రంగనాథ్ నాయుడు, కంది శివారెడ్డి, వై.భరత్, శేఖర్, రామయ్య, బాలకృష్ణ, వెంకటకృష్ణ తదితరులు వున్నారు.

## పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ మొక్కులు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతో పాటు సింగరాయ కొండ టంగుటూరు, కొండేపి, కందుకూరు, పొన్నలూరు, మర్రిపూడి మండలాల నుంచి అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో భక్తులు చేరుకు న్నారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ అంటూ ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారి దర్శనానంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంచి పెట్టినట్టు ఆలయ కార్యనిర్మాణాధికారి ఆర్.శివ శంకర్ తెలిపారు.

# జనవరి 10, 11 తేదిలలో జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన

**- జడ్.పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి**



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు జాతి ఔనాత్యని, కీర్తి ని, రేపటి తరాలకు ఒంగోలు జాతి ఎడ్ల విశిష్టతను తెలియచేసేందుకు జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. దర్శిలోని బూచేపల్లి నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సంక్రాతి సంబరాలలో భాగంగా జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శనను జనవరి 10, 11 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తమ కుటుంబానికి వృషబారాజాలు అంటే మక్కువ ఎక్కువని, గతంలో గ్రామాలలో సంక్రాంతి వచ్చేందంటే ఎడ్ల పోటీలు, పోలు రాధ, వ్యవసాయానికి సంబందించిన పోటీలు ఎక్కువగా జరుగతావుండేవాని, నేడు ఈ పోటీలు మన దర్శి నియోజకవర్గంలో నిర్వహించటం తగ్గిపోయిందని అన్నారు. గత తీపి జ్ఞాపకాలను నేటి తరానికి అందించేందుకు, ఒంగోలు జాతి కీర్తి, ఖ్యాతిలను తెలియచేసేందుకు పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు అంటే ప్రపంచంలో పేరు అని వృషభ రాజాలు మన జిల్లా, రాష్ట్రం, దేశానికి పేరు తెచ్చాయాని అన్నారు. తమకుటుంబానికి ఆవులు, ఎడ్లు అన్న అమితామైన ప్రేమ అని అన్నారు. తన తండ్రి స్వర్గీయ భూచేపల్లి సుబ్బారెడ్డికి ఎడ్లు బల ప్రదర్శన, అందాలు పోటీలు అన్న ఇష్టమని అన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లో బల ప్రదర్శన లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు కేటగిరిలలో బల ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యూ కేటగిరి లో ప్రథమ బహుమతి ఒక లక్ష, ద్వితీయ బహుమతి 80వేలు, తృతీయ బహుమతి 70వేలు ఈ విధంగా తొమ్మిది జతలకు బహుమ తులు అందచేస్తామన్నారు. సీనియర్ సైజు పోటీలో విజేత లకు మొదటి బహుమతి 2లక్షలు, రెండవ బహుమతి 1,60000, మూడోవా బహుమతి 1,25,000, నాలుగో బహుమతి లక్ష రూపాయలు, అదేవిదంగా తొమ్మిదివ విజేత వరకు ప్రైజ్ మని, షిల్డ్ అందచేస్తామని అన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఎడ్ల జతకు 7వేల రూపాయలు కనసోలేషన్ బహుమతిఅందచేయనున్నట్లు తెలిపారు. ఎడ్ల ప్రదర్శన నిర్వహించు చూస్థలాన్ని శివ ప్రసాద్ రెడ్డి పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి బాలినేని శ్రీని వాసరెడ్డి, శాప్‌నెట్ ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి, మంత్రులు, ఎమెల్యేలు, వివిధ హెూదాలో ఉన్నా ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని తెలి పారు. ఈ కార్య క్రమంలో షేక్ కార్పొ రేషన్ డైరెక్టర్ బాషా, మాజీ ఎయంసి ఛైర్మన్ కె.వి.రెడ్డి, తాళ్లూరు మాజీ యంపిపి పోశం మధు సూదన రెడ్డి, ముండ్లమూరు జడ్‌పిటిసి రత్న రాజు, ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా అనుబంధ శాఖలలో మండలవాసులకు సన్మానం



కురిచేడు, మేజర్‌న్యూస్: వైయస్సార్‌సిపి ప్రకాశం జిల్లా అనుబంద సంఘాల నియమకంలో కురిచేడు మండలానికి చెందిన పలువురికి జిల్లా వైయస్సార్ అనుబంధ శాఖల పదవులు లభించాయి. మండలంలోని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి బోరిగొల్ల శ్రీనివాస్ యాదవ్, కండే గంగయ్య, వైయస్సార్‌సిపి జిల్లా మైనార్టీ సెక్రటరీ షేక్ నాయబ్ రసూల్, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ వరికూటి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీగా పోలిబోయిన పెద్ద పెద్దయ్య, జిల్లా ఎస్సీ సెల్ కమిటీ ప్రెసిడెంట్ గాలిమూటి దేవప్రసాద్, జిల్లా స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రెటరీ జోసెఫ్, వాణిజ్య భాగంలో జాయింట్ సెక్రెటరీగా చిన్నబోయిన అంకయ్యలకు పదవులు లభిం చాయి. వీరందరికీ ఆదివారం రోజు స్థానిక వైయస్సార్సీపి నాయకులు జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు ఎస్కే సైదా తమ ఇంటి వద్ద దుశ్శాలువా కప్పి పూలదండ వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ కులమతాలకు సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించేటువంటి రాజకీయ పార్టీ అని ఈ పార్టీలో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని ఆదివారం మండల వాసులు ప్రతిభను గుర్తించి వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయం నుండి జిల్లా అనుబంధ శాఖలో పలు పదవులను ఇవ్వటం ఆనందకరంగా ఉందని ఒక స్థానికుడిగా వారిని సన్మానించడం నాకు చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు. 2024 సంవత్సరంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని ముందుకు నడిపించడానికి నాయకులు మరింత కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ముగింపు సభకు తరలి రావాలి



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర ముగింపు సభ ఈ నెల 20న జరగనుంది. ఈ సభకు తెలుగు దేశం పార్టీ శ్రేణులు తరలి రావాలని పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు కోరారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గంలోని భోగపురం మండలంలోని పోలిపల్లి గ్రామంలో ముగింపు సభ జరుగుతుంది అన్నారు. పట్టణంలోని వివిధ హెూదాలలో నాయకులు, తెలుగు యువత, ఐ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వివాహ వేడుకలో ప్రవీణ్ కుమార్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ముత్తుముల భాస్కర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో శీలం శివారెడ్డి కుమారుని వివాహనికి హాజరైన గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక








బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ నిన్ను వలెనీ పొరుగు వారిని ప్రేమించాలనే బైబిలు సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని తన ప్రజా జీవితంలో ప్రతీ అడుగు వేశానని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి తెలిపారు. గ్రాండ్ క్రిస్మస్ వేదిక మీద నుంచి ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మన వలే మన పొరుగు వారిని ప్రేమించాలని, మనం తినే ఆహారం ఎదుటి వారికి పెట్టాలని సందేశం తనలో బలంగా నాటుకుపోయిందని, దీనికి కారణం ఒక వైపు బైబిల్, మరోవైపు తండ్రి కోన ప్రభాకర్ రావు నింపారన్నారు. తనను తాను తగ్గించుకొను వాడు హెచ్చింపబడు తాడు అనే సూక్తిని అనుసరించి, ప్రజా జీవితంలో అనునిత్యం అందరితో ప్రేమగా మెలగడం నేర్చుకున్నారని చెప్పారు. ఇటీవలి తుఫాన్ తర్వాత రైతులు ఎంతో ఇబ్బంది పడినటువంటి పరిస్థితుల నుంచి ఇప్పుడిప్పుడే ఒక కుదుటపడుతున్నటువంటి పరిస్థితిలో, సియం జగన్ మన దగ్గరికి రావడం, ఆయనే స్వయంగా చూసి కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేసి, రైతులకి సంపూర్ణ సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి అందేలా చర్యలు తీసుకుంటున్న సిఎం జగన్ కి ధన్యవాదాలు తెలిపారు. కోతలు మరియు వ్యవసాయ సీజన్ ముమ్మరంగా జరుగుతున్నప్పటికీ ఇంతమంది ప్రజలు హాజరు కావడం పట్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నియోజకవర్గంలోని ప్రజలు, కుటుంబాలన్నీ కూడా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.డాక్టర్ పాల్ దినకరన్ ఆధ్వర్యంలో నడపబడుతున్న కారుణ్య విద్యాసంస్థల అభివృద్ధికై తన వంతుగా రూ. 10 లక్షల విరాళాన్ని అంద జేస్తున్నట్లు ప్రకటించారు. డాక్టర్ పాల్ దినకరన్ ప్రసంగిస్తూ రైతాంగం తుఫాను కారణంగా కోల్పోయిన నష్టం కంటే నాలుగు రెట్లు ఎక్కువగా పంటను అనుగ్రహించాలని, అన్ని రంగాల వారికి అభివృద్ధిని ప్రసాదించాలని జీసస్ కాల్స్ వ్యవస్థాపకులు, అంతర్జాతీయ సువార్తీకులు డాక్టర్ పాల్ దినకరన్ ప్రార్థన చేశారు. బాపట్లకు సంబంధించినంత వరకు అన్ని తానే నిలిచి, కోన రఘుపతి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆశీర్వదించాలని, ప్రభుత్వాల నుండి కూడా సహకారం లభించాలని ప్రార్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వంద రెట్లు గా అభివృద్ధి సాధించాలని దేవుని ప్రార్థించారు.

# రైతులకు టార్పాలిన్ పట్టలు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాలేజీ రోడ్డులో గల శ్రావణి హాస్పిటల్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అధ్యక్షతన నూతనంగా సభ్యత్వం తీసుకున్న సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, 60 మంది రైతులకు టార్పాలిన్ పట్టలను అందించారు. ఈ సమావేశంలో ముందుగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి అదేవిధంగా నూతన సభ్యులచే ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, యువత ముందుకు వచ్చి రక్తాన్ని అందించాలని అన్నారు. మానవసేవే మాధవసేవని భావించిన రెడ్ క్రాస్ సొసైటీ గిరిజనులకు హరిజనులకు జీవన విధానంపై అవగాహన కల్పిస్తూ వారికి అవసరమైన అవసరాలను తీరుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు సభ్యత్వం తీసుకొని సభ్యులు కావాలని కోరారు. అనంతరం 1200 రూపాయలు విలువచేసే పంటలను 60 మంది రైతులకు డాక్టర్ కనకదుర్గ, ప్రముఖ వైద్యులు సుష్మ, ఆర్కేజే నరసింహం, గుంటక సుబ్బారెడ్డి, చేతుల మీదుగా రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు, సభ్యులు శ్రీధర్ సాయి సుబ్బారావు, చెన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆదివారం వెలిగండ్ల బాప్టిట్ చర్చ్‌లో, వెలిగండ్ల ఎంపీడీవో తాతపూడి సుకుమార్ పుట్టినరోజు, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, ఎంపీడీవోకి శుభాకాంక్షలు తెలిపి, క్రిస్మస్ దైవ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి, వెలుగు పీడి టి. రవి కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపి, వారి కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ చేతుల మీదుగా ప్రజలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, కనిగిరి దుర్గం బాప్తి చర్చ్ సంఘ పెద్దలు, వెలిగండ్ల చర్చి సంఘ పెద్దలు, యువకులు, స్త్రీలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నేడు మండల సర్వసభ్య సమావేశం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ యల్.చెంచమ్మ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆమె తెలిపారు.

# 6వ రోజు అంగన్వాడీ కార్యకర్తల సమ్మె

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్యకర్తలు లబ్ధిదారులతో సమ్మె బాట అంగన్వాడి డిమాండ్ల మీద వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం నందు మరియు అంగన్వాడి సెంటర్ల వద్ద ఆరవ రోజు ఆదివారం సెంటర్ల లబ్దలతో పాలుపంచుకొని మా సమస్యల మీద మీరు మాకు అండగా నిలవాలని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు కోరడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వము ఆలోచించి లబ్ధిదారులు గర్భవతులు పిల్లలు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ల మీద పరిష్కరించి ఆదుకోవాలని ప్రాజెక్టు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ రాఫియా, రెడ్డెం తిరుపతమ్మ, దమ్ము పద్మావతి, అనిశెట్టి నారాయణమ్మ తదితరులు కోరారు.



# డాక్టర్ పాలేటి రామారావు ఔదార్యం

చీరాల, మేజర్ న్యూస్: మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు పేదల పట్ల చూపుతున్న ఔధార్యం ఆదర్శనీయమని ప్రజా ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి అయిన క్రిస్టియన్ జేఏసీ వ్యవస్థాపకుడు గుమ్మడి ఏసురత్నం అన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక సాల్మన్ సెంటర్‌లోని దావీదుపేటలో కరిమేలు ప్రార్ధనా మందిరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలేటి రామారావు ఆర్థిక సహాయంతో పేదలకు నూతన వస్త్రాలను గుమ్మడి ఏసురత్నం చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ముందుగా ఫాస్టర్ కందుకూరి డేవిడ్ రాజు చేత ప్రార్ధనలు చేయించి, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, పేదలకు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగారపు వెంకటేశ్వర్లు తదితర ప్రజా ఐక్యవేదిక సభ్యులు, క్రిస్టియన్ జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యధిక మార్కులే లక్ష్యంగా చదవాలి

ఇంకొల్లు, చీరాల, మేజర్ న్యూస్: సాంఘీక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ విద్యనభ్య సించే విద్యార్ధులు అత్యధిక మార్కులే లక్ష్యంగా చదవాలని జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి రాజా డెబోరా సూచించారు. పదో తరగతి విద్యనభ్యసించే విద్యార్ధులు మంచి ఉత్తీర్ణతా శాతం నమోదు చేసుకునే విధంగా చీరాల శ్రీమేధావి కళాశాల ప్రాంగణంలో ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా డెబోరా మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశా లలకు సత్ఫలితాలు వచ్చే విధంగా విద్యార్ధులు కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంక్షేమ అధికారి సైదారెడ్డి, సబ్జెక్ట్ నిపుణులు పవని భానుచంద్ర మూర్తి, రాణెమ్మ, ఎల్ శ్రీనివాసరావు, సత్యానందం, పాలేటి సురేష్, హాస్టల్ వార్డెన్లు, చీరాల, పర్చూరు, ఇంకొల్లు పరిసర ప్రాంత వసతి గృహాల విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞాపకాల పుట్ట 'పుట్టంరాజు'

## పుట్టంరాజు రచించిన మంజూష గ్రంథ ఆవిష్కరణ

అద్దంకి, మేజర్ న్యూస్: సాహితీ మిత్రమండలి ఆధ్వర్యంలో పట్టణంలోని రామసుశీల నిలయంలో జరిగిన ఆత్మీయ పురస్కార సభకు లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాపకాల పుట్ట పుట్టంరాజు అని, మనసును దోచే సంఘటనలను కథలుగా మలచి రసవత్తరంగా కావ్యాన్ని రాశారని రచయితకు కితాబు ఇచ్చారు.

**60 ఏళ్ల జ్ఞాపకాల తేనె పట్టు మంజూష కావ్యం...**

60 ఏళ్ల జ్ఞాపకాల తేనె పట్టు మంజూష కావ్యం అని డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ అన్నారు. మంజూష గ్రంథాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాలు, జీవన విధానం, అనుభవాలు, అనుభూతుల సమ్మేళనమే మంజుష కావ్యమని అన్నారు. ఈ పుస్తకం చదివితే 50 ఏళ్ల క్రితం కాలంలోకి విహరించి కోటప్పకొండ కోలాహలం, సినిమాలు షికార్లు, పొగాకు బ్యారన్లు, రైతుల కష్టాలు, పల్లెటూర్లలో పండగలు జరుపుకునే విధానాలు గుర్తుకు వచ్చి బాల్యంలోకి వెళతామని, ఈ కావ్యాన్ని సరళ సుందరంగా పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రాశారని పుస్తక సమీక్షకులు శతావధాని నారాయణం బాలసుబ్రమణ్యం అన్నారు. డాక్టర్ యు దేవపాలన ప్రసంగిస్తూ ఈ పుస్తకం ఆనాటి సమాజంలో ప్రజల్లో వెలివేరిసే సమైక్యతా భావాలను, ఉమ్మడి కుటుంబాలలోని ఆచార వ్యవహారాలను, సామాజిక ఆర్థిక విషయాలను ప్రస్ఫుటించిందని, రచన ఉమ్మడి ప్రకాశం మాండలికంలో సాగిందని అన్నారు. డివిఎం సత్యనారాయణ మాట్లాడుతూ మంజూష కావ్యం అనుభవాల సారమని జ్ఞాపకాల సమాహారమని అన్నారు. కావ్యం లోకి దిగగానే మన ప్రమేయం లేకుండానే గత కాలానికి వెళతామనీ ప్రతి అనుభూతి మన అనుభూతిగా భావిస్తామని ఆర్ వి రాఘవరావు పేర్కొన్నారు. ఈ పుస్తకం గత చరిత్రను ఆనాటి సంస్కృతి భాషా ఆలోచనలు సంస్కారాలను నేటి తరానికి తెలియజేస్తుందని రచయిత లక్ష్యం కూడా ఇదేనని ఈ విషయంలో రచయిత సఫలీకృతుడయ్యాడని వారణాసి రఘురామ శర్మ కొనియాడారు. అనంతరం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ధర్మపత్ని శైలజ లను సాహితీ మిత్ర మండలి పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లక్కరాజు శ్రీనివాసరావు ఇలపావులూరి శేషతల్పసాయి, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), బాలకృష్ణారెడ్డి, మురళి సుధాకర్ రావు, పోలిరెడ్డి చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, జమ్మలమడక హనుమంతరావు, వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, విశ్వ మోహన్, శ్రీనివాసరావు, కామేశ్వర శర్మ, లేవి ప్రసాద్, సంధి రెడ్డి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, సీతారామశాస్త్రి, నరసింహారావు, రామకోటేశ్వరరావు, తదితరులున్నారు.



# మోడీ పాలనలో ప్రమాదంలో భారతదేశం

## - ఏపీసిసి సభ్యులు మెడబలిమి వెంకటేశ్వరరావు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: అసమర్ధ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో భారతదేశం పెను ప్రమాదంలో పడిందని ఏపీసిసి సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ఈవీఎంల అంకెల గారడీతో అధికారం చలా ఇస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం లౌకికవాదం శాంతి భద్రతలు మతసామరస్యం సోదర భావం వంటి అత్యున్నత భారత రాజ్యాంగ విలువలను అనునిత్యం ఖూనీ చేస్తూ మత విద్వేష పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ మత విద్వేష పాలనలో అధిక ధరలు దారిద్యం, పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు,మహిళలపై అత్యాచారాలు, రైతుల ఆత్మ హత్యలు వంటి భయానక సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి ముస్లిం మైనార్టీలపై దాడులు చేయిస్తూ,మతం పేరిట దళితులు,క్రైస్తవులను అంతమొందించేందుకు ఆర్ఎస్ఎస్ దాని మూక సంస్థలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.భారత రాజ్యాంగాన్ని అటకెక్కించి కేవలం మత ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ దాని మూక సంస్థలకు అండగా నిలుస్తున్న బిజెపి ప్రభుత్వం,చట్టసభలను కూడా కాపాడుకోలేని అత్యంత హీనస్థితికి దిగజారింది విమర్శించారు. ఇలాంటి అత్యంత బాధాకరమైన వాస్తవాలను మరుగుపరిచేందుకు, అయోధ్యలో రామాలయం పేరిట ప్రజలను మభ్యపెడుతూ,వచ్చే లోక్సభ సార్వ సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి గెలుపొందేందుకు ప్రయత్నించడం సిగ్గుచేట న్నారు.దుర్మార్గపు పరిపాలన కొనసాగిస్తున్న ఆర్ఎస్ఎస్ అనుబంధ విభాగమైన బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలిపే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.



# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరిక

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలోకి భారీగా వైసీపీ నాయకులు చేరడం పార్టీ విజయానికి సూచిక అని నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య ధీమా వ్యక్తం చేశారు. స్థానిక విజయనగర్‌కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు పట్టణ యువ అధ్యక్షుడు లావేటి శ్రీనివాస తేజ ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ నుంచి టీడీపీలోకి చేరగా నియోజకవర్గ యువ నేత యం అమర్నాధ్ వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీలోంచి టీడీపీలోకి చేరిన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోతో రాష్ట్ర ప్రజలక ఉజ్వల భవిషత్తు ఉంటుందని ఆకాంక్షించి పార్టీలోకి చేరామన్నారు. పార్టీ విజయంలో తమ వంతు పూర్తి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ తేలా, దినేష్, శ్రీనివాస్, భాస్కర్, వంశీ, అనిల్, వినయ్, అజయ్‌కుమార్, సుబ్బారావు, అశోక్, మదన్, శామ్యూల్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలను వినియోగించుకోండి

కారంచేడు, మేజర్ న్యూస్: గ్రంథాలయాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కె ఆదిలక్ష్మి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగం గా ఆదివారం స్థానిక గ్రంథాలయాన్ని కె ఆదిలక్ష్మి సందర్శించి, గ్రంథపాలకుడు పుల్లయ్యకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా చదవడం మా కిష్టం అనే కార్యక్రమంలో ఆదివారం పాఠశాలలకు సెలవు దినం అయినందున గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థులతో కె ఆదిలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# 6వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని జరుగుతున్న సమ్మె ఆరవ రోజు కొనసాగింది. ఈ సమ్మెలో భాగంగా ఆదివారం అంగన్వాడి కేంద్రాల నుండి లబ్ధి పొందుతున్న లబ్ధిదారులతో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకులు డి.స్వర్ణ సిఐటియు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి నాయకత్వంతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాడ్యుటీ అమలు చేయాలని మినీ వర్కలను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత, పెన్షన్ వయోపరిమితి 62 సంవత్సరాల పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శిబిరం దగ్గర అంగన్వాడీ కార్యకర్తలు కోలాటంతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.నరసింహులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఏ.మున్నా, వరలక్ష్మి, రహమత్, బి.రవణమ్మ, విజయలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుగంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు తరుపున జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆదాం షరీఫ్ (బుజ్జి), ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఆదాం షరీఫ్ మాట్లాడుతూ



విద్యార్థుల భవిష్యత్ కోసం, వారి అభివృద్ధి కోసం ప్రతి ఏటా బూచేపల్లి కుటుంబ సభ్యులు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదో పతగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్, గుజ్జల యోగిరెడ్డి, హెచ్ఎం అరుణకుమారి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తుమ్మల రాజశేఖరరెడ్డి, నాయకులు గుజ్జల తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడకలు

చీరాల, మేజర్ న్యూస్: సెయింట్ మార్క్స్ లూథరన్ కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ మరియు ప్రిన్సిపాల్ పి సునీత పర్యవేక్షణలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ కళాశాలలో విశ్రాంత గ్రంథపాలకుడు జయశీలరావు అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుక లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గారపాటి మంజులాదేవి, సుమ, చిన్నపాప, షీలా, వీరా, ఖాధరి, డాక్టర్ రత్నకుమార్, క్రాంతి, కరణశ్రీ, ఏజేసీఎల్ఏ మాజి స్టేట్ సాయింట్ సెక్రటరీ లక్ష్మయ్య, నీలిమాజ్యోతి, వినీల, జార్జ్ విన్సెంట్, అక్తరు నిషా తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# చీమకుర్తిలో ఘనంగా పెన్షనర్స్ డే

## - 75 సంవత్సరాలు పైబడిన వారికి ఘనసన్మానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండల ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక యు.టి.ఎఫ్.భవనంలో జాతీయ పెన్షనర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. పెన్షనర్ల డే యెక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్బంగా 75 సంవత్సరాలు పైబడిన పెన్షనర్లు పి.సుబ్బారావు, బి.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, డి.వి.రంగం, దేవరాజులు, ఆర్.రమణారెడ్డి, కె.సుబ్బారావు, షేక్ గౌస్, పి.చెంచయ్య, ఎన్.కోటేశ్వరరావు, బాపూజీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ ఆజాథ్, గౌరవాధ్యక్షులు ఉప్పుతోళ్ల నారాయణ, సెక్రటరీ బండ్ల డేవిడ్, ఎం.వి.ఆర్.(గోపి), ట్రెజరర్ పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా జిల్లా విద్యార్థి విభాగంసెక్రటరీగా రవీంద్ర



పొదిలి,మేజర్‌న్యూస్: వైకాపా జిల్లా విద్యార్థి విభాగంసెక్రటరీగా స్థానిక ప్రకాశ్‌నగర్‌కు చెందిన పందిటి రవీంద్ర నియమితులయ్యారు.ఈ సంధర్భంగా పందిటి రవీంద్ర మాట్లాడుతూ మర్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి కృషి ఫలితంగానే తనకు ఈ పదవి దక్కిందన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని,రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి తన వంతు గట్టి కృషి చేస్తానన్నారు.తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేలు కేపి కొండారెడ్డి,ఉడుముల శ్రీనివాసరెడ్డిలకు రవీంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైకాపా జిల్లా యూత్ సెక్రటరీగా రబ్బానీబాష



పొదిలి,మేజర్‌న్యూస్: వైకాపా జిల్లా యూత్ సెక్రటరీగా వైకాపా మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీబాష నియమితులయ్యారు.ఈ సంధర్భంగా రబ్బానీబాష మాట్లాడుతూ మర్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి కృషి ఫలితంగానే తనకు ఈ పదవి దక్కిందన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని, రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి రెట్టింపు ఉత్సాహంలో కష్టపడి పనిచేస్తానన్నారు.తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేపి కొండారెడ్డి,ఉడుముల శ్రీనివాసరెడ్డి లకు రబ్బానీబాష ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైకాపా జిల్లా పబ్లిసిటీ విభాగం జాయింట్ సెక్రటరీగా గొలమారి



పొదిలి,మేజర్‌న్యూస్: వైకాపా జిల్లా పబ్లిసిటీ విభాగం జాయింట్ సెక్రటరీగా గొలమారి చెన్నారెడ్డి నియమితులయ్యారు.ఈ సంధర్భంగా గొలమారి చెన్నారెడ్డి మాట్లాడుతూ మర్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి కృషి ఫలితంగానే తనకు ఈ పదవి దక్కిందన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని, రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి తన వంతు గట్టి కృషి చేస్తానన్నారు.తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేలు కేపి కొండారెడ్డి,ఉడుముల శ్రీనివాసరెడ్డిలకు చెన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైకాపా జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీగా గూడూరి స్వప్నవినోద్



పొదిలి,మేజర్‌న్యూస్: జిల్లా వైకాపా ఎస్సీ సెల్ సెక్రటరీగా మాజీ ఎంపిటిసి గూడూరి స్వప్న నియమితులయ్యారు. ఈ సంధర్భంగా గూడూరి స్వప్నవినోద్ మాట్లాడుతూ మర్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి కృషి ఫలితంగానే తనకు ఈ పదవి దక్కిందన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని,రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి రెట్టింపు ఉత్సాహంలో కష్టపడి పనిచేస్తానన్నారు.తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేలు కేపి కొండారెడ్డి,ఉడుముల శ్రీనివాసరెడ్డిలకు స్వప్నవినోద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్‌వాడీల పోరాటానికి అండగా సిఐటియు

కంభం, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మెలో మీకు అండగా మేమున్నామంటూ సిఐటియు, ఏఐటియుసి నాయకులు ర్యాలీని బలోపేతం చేస్తూ అధికారుల దృష్టికి వీరి సమస్యలపై ధ్వజమెత్తి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంభం మండల సిఐటియు కన్వీనర్ అన్వర్ బాషా, సిఐటియు జిల్లా నాయకులు తిరుపతయ్య, ఏఐటియుసి నాయకులు షేక్ ఇబ్రహీం, అంగన్వాడీ కార్యకర్తలు, రాజేశ్వరి, ఆదిలక్ష్మి, శ్రీదేవి సరళ దేవి ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడీ డిమాండ్‌లను పరిష్కరించాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల హెడ్ క్వార్టర్‌లో జరిగిన అంగన్వాడి అభాగ్య అక్క చెల్లెమ్మల నిరవధిక సమ్మె చేస్తున్నవారికి సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడకా స్వాములు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా సుబ్రహ్మణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, బాబు, జనసేన జిల్లా సెక్రటరీ పెంట్యాల కోటేశ్వరరావు, ఎస్ఎన్‌పాడు ఐటీ కోర్డినేటర్ యాదల కోటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ రావు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రఘు బాబు, మండల తెలుగుదేశం పార్టీ సెక్రటరీ రామలింగయ్య, ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గా భవాని, ఏడు గుండ్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు దాసరి రమేష్, నాగరాజు, రంపతోటి అంకారావు, పల్లపు శివ, భాను, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

## - పలు కుటుంబాలను పరామర్శించిన జనసేన నేతలు





పామూరు, మేజర్‌న్యూస్: అధైర్య పడవద్దు అండగా ఉంటామని జనసేన జిల్లా కార్యదర్శి యలమందల రహీముల్లా, జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్, మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై వైద్యశాలలో వైద్య సేవలు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోపాలపురం గ్రామానికి చెందిన కూడల కొండలరావు ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. పండించిన పంటలు సరిగా పండక అప్పుల బాధ తట్టుకోలేక ఇటీవల పురుగుల మందు తాగి మృతి చెందిన బొట్ల సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాదాసు రమేష్, డేగ సూర్య నారాయణ పాల్గొన్నారు.

# అద్దంకిలో వైకాపా జెండా ఎగరవేయడం తథ్యం





అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకిలో వైకాపా జెండా ఎగరవేయడం తథ్యం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. వైకాపా అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా ఆయన ఆదివారం సాయంత్రం సింగరకొండకు వచ్చారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయనకు నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి భారీగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, ఈవో సుభద్ర మర్యాదపూర్వక స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు శేష వస్త్రాన్ని అందజేశారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపం నందు కార్యకర్తల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జిగా వచ్చానని అందరినీ కలుపుకొని పార్టీని ముందుకు తీసుకు వెళ్తానని హనిమిరెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం లో తిరిగి వైసిపి జెండాను రెపరెపలాడించి, అద్దంకిలో వైసిపి గెలవడం పెద్ద కష్టమేమీ కాదన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఇప్పటికే కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని కార్యకర్తల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కా రానికి చొరవ చూపుతానన్నారు. 24 గంటలు అద్దంకిలోనే ఉంటూ కార్య కర్తలకు అందుబాటులో ఉంటా నన్నారు. తాను రైతు కుటుంబం నుంచి వచ్చానని పేదల కష్టాలు తానకు తెలుసన్నారు. బుధవారం నుంచి పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటానని, కార్యకర్తలు అందరూ అండగా ఉండాలని కోరారు. మరో నెల రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అద్దంకి తీసుకువస్తానని, అందరం కలిసికట్టుగా పనిచేస్తే అద్దంకి లో వైసీపీ జెండా రెపరెపలాడటం తథ్యం అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్, స్టేట్ జాయింట్ సెక్రటరీ బీవీ కృష్ణారెడ్డి, జజ్జర ఆనందరావు, ఈదా శ్రీనివాస్ రెడ్డి, ఆంజనీ ప్రసాద్ రెడ్డి, సంతమాగులూరు జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, రాఘవరెడ్డి,జువ్వి రాము ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు అన్నారు.

**24 గంటలు అందుబాటులో ఉంటా...**

**ప్రతి కార్యకర్తను కలుస్తా....**

**కుల మతాలకు అతీతంగా పని చేస్తా...**

**అందరినీ కలుపుకొని పార్టీని ముందుకు తీసుకువెళ్తాం**

**రైతు కుటుంబం నుంచి వచ్చా... పేదల కష్టాలు తెలుసు**

**సింగరకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ హనిమిరెడ్డి**

## 19న గొట్లగట్టులో సెమీ క్రిస్మస్ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన నున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైదా

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : ఇవాంజెలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19వ తేదీన మండలంలోని గొట్లగట్టు గ్రామంలో సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నిశనం ఇమ్మానియేల్ , గొంగటి రాజేశ్వరరావు లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండలంలోని అన్ని గ్రామాలోని సుమారుగా 70 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలు,100 మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా పాల్గొం టారన్నారు. ముఖ్య ప్రసంగి కులుగా బిసఫ్ రెవరెండ్ గుర్రం శేఖర్ , రెవరెండ్ం పురుషోత్తం, వేద హొసన్నా కృపా మినిస్ట్రీస్ పాల్గొంటారని వారు తెలిపారు . కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు సూరవారపు వెంకట్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు అక్కి దాసరి ఏడుకొండలు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గొంగటి కరుణయ్య , సర్పంచ్ పెరికే సుఖదేవ్, పొదిలి పాస్టర్ అసోసియేషన్ నాయకులు గొంగటి రాజేశ్వరరావు ,జాన్ బిన్నీ , హబీబుల్లా బెగ్ ఫౌండేషన్ చైర్మన్ ఎం .కరిముల్లా బెగ్, సంఘ సేవకురాలు సామి పద్మావతి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడబలిమి వెంకటేశ్వర్లు, కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సతీష్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు షేక్ రెహనా భాను, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కు శ్రీనివాసరెడ్డి, పొదిలి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, లింకన్, జిలానీ,ఖాదరవలి, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బడే సాహెబ్, సందీ పోగు జీవయ్య, మార్కాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లి రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి ,సుబ్బారెడ్డి, షేక్ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.



## అవార్డులు రావడం ఆనందదాయకం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల ఎస్పీలు అయిన వకుల్ జిందాల్‌తో పాటు మల్లికాగార్గ్‌లకు అవార్డులు రావడం ఆనందదాయకమని ఈపూరుపాలెం ఎస్సై జనార్ధన్ అన్నారు. ఈపూరుపాలెం



విద్యా భారతి స్మార్ట్ స్కూల్లో ఆదివారం ఎస్పీలకు అవార్డు వచ్చిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని తేళ్ళ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టేందుకు ఎస్పీగార్లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ ఆఫ కరస్పాండెంట్ ఎం వాసవీ చంద్రిక, పీఈటీ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంచినీరు సరఫరా

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధి. లోని 11 వ వార్డు ఆనందపురం గ్రామంలో 3 రోజుల నుంచి మంచినీటి సరఫరా నిలిచి పోయింది. అధికారులకు తెలిపిన స్పందన లేకపోవడంతో గ్రామ స్థుల అవస్థలు తెలుసుకున్న కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే స్పందించి టాంకర్ ద్వారా ఆదివారం నీటి సరఫరా చేయించారు. సమస్య ఎప్పుడు వచ్చినా తమకు సమాచారం అందిస్తే, సహకారం అందిస్తానని నాగేశ్వరరావు తెలిపారు.



## వాహనాలు నడుపుతున్న మైనర్ బాలురకు కౌన్సిలింగ్

పొదిలి ,మేజర్ న్యూస్ : వాహనాలు నడుపుతున్న మైనర్ బాలురులకు ఎస్సై వెంకట సైదులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం స్థానిక విశ్వనాథపురంలో వాహన తనిఖీల్లో భాగంగా వాహనాలు నడుపుతున్న మైనర్ బాలురకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మైనర్ బాలురు వాహనాలు నడిపే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్ర మంలో ఏ ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఖాదర భాష, సిబ్బంది పాల్గొన్నారు.



## అనివేటి మండపం నిర్మాణానికి రూ 26,116 విరాళం



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకమ్మ తల్లి దేవాలయం పున నిర్మాణంలో భాగంగా అనివేటి మండప నిర్మాణానికి ఆదివారం మహేష్ కుమార్, హిమబిందు,సుమన్ కుమార్, నాగలక్ష్మి చైతన్య లు 26,116 రూపాయలు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ పున: నిర్మాణ కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, ఆవుల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు ప్రాంతీయ సమావేశం

### - మండల కమిటీలు ఎన్నిక

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎస్‌టియు 77వ కందుకూరు ప్రాంతీయ కౌన్సిల్ సమావేశాలు గద్దగుంట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కందుకూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ ఉద్యమ శిక్షణా తరగతులు ద్వారా సంఘాన్ని బలోపేతం చేయవచ్చునని మాట్లాడటం జరిగింది. అదేవిధంగా ఎస్ టి యూ సంఘం రాష్ట్ర స్థాయిలో వివిధ సమస్యల పట్ల జరుగుతున్న




ప్రాతినిధ్యాలు, చేస్తున్న కార్యాలు గురించి మాట్లాడటం జరిగినది. ముఖ్యంగా సర్వ శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులకు, అంగన్వాడీ ఉద్యోగులకు ఎస్టీయూ సంఘం అండగా ఉంటుందని మాట్లాడటం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు మాట్లాడుతూ నాలుగు మండలాలలో ఎన్నికయ్యే నాయకత్వం పటిష్టంగా ఉండాలని మాట్లాడటం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అత్యంత విలువైనది. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో సిపిఐ ఎప్పుడు అండగా ఉంటుంది అని చెప్పటం జరిగింది. అనంతరం మండల కమిటీల ఎన్నికకు ఎన్నికల అధికారిగా పి కిష్టయ్య, ఎన్నికల పరిశీలకులుగా వై అశోక్ బాబు వ్యవహరించారు. కందుకూరు మండల అధ్యక్షులుగా ఎస్.కె ఆరిఫ్, గల్లా వెంకట్రావు, ఆర్థిక కార్యదర్శిగా భూమా శీను ఎన్నికైనారు. వలేటివారి పాలెం మండల అధ్యక్షులుగా కేపీ జాన్సన్, ఎస్కే బాబు, చిన్నయ్య ఎన్నికయ్యారు. గుడ్లూరు మండలం అధ్యక్షులుగా పి మునిస్వామి, ప్రధాన కార్యదర్శిగా జి శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శిగా కే వెంకటేశ్వర్లు ఎన్నికైనారు. లింగసముద్రం మండలం అధ్యక్షులుగా చాట్ల ప్రదీప్ రాజు, ప్రధాన కార్యదర్శి గా ఎం రామయ్య ఆర్థిక కార్యదర్శిగా వై విజయకుమార్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఆదినారాయణ,వి మురళి, అవిబుల్లా, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ యన్. మాల్యాద్రి,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సురేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద్ వివిధ మండలాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్త జంటకు కరణం బలరాం శుభాకాంక్షలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన బొచ్చు ప్రభాకర్‌రావు కుమారుడు వివాహ వేడుకకు కరణం బలరాం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం నూతన వధూవరులైన ప్రదీప్-అభిషిక్తలకు అంక్షింతలు వేసి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేసి, వివాహ వేడుక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి ఎబినేజర్, బత్తుల అనిల్, సల్లూరి అనిల్, పులిపాటి బాబురావు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## టెన్నిస్ కోర్ట్ ఆవరణలో కార్డ్స్ బాలబాట అభివృద్ధి కార్యకర్తలకు నూతన వస్త్రాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బాలబాట డిప్యూటీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ పేదవర్గాల పిల్లలకు ఈ బాలబాట ఎంతో బాసటగా నిలిచాయని విద్యను వారికి చేరువ చేశాయని ఎక్కడైతే పిల్లలు విద్యకు దూరంగా ఉంటారో ఆ ప్రాంతాలలో బాలబాటలను ఏర్పాటు చేసి తద్వారా డ్రాప్ అవుట్ విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వారిని గమనించి వారిని స్కూలులో చేర్పించి డ్రాప్ బోర్డు శాతాన్ని తగ్గించవచ్చు అని అన్నారు. గురుకుల పాఠశాలలో చేర్పించడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు తల్లిదండ్రులు ఎంతో మేలు పొందగలరని అందువలన రాబోవు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో మన బాలబాట పిల్లలు అత్యధిక శాతం చేర్పించాలని తెలిపారు. పల్నాడు జిల్లా బాలబాట డిప్యూటీ డైరెక్టర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ నేడు పోటీ ప్రపంచంలో విద్య ప్రధానం అని ఆ విద్య ద్వారానే తారతమ్యాలు రూపుమాపుతాయని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిద్దలూరు వైస్ ఎంపీపీ బండారి నోవెల్ చేతుల మీదుగా హాజరైన బాలబాట అభివృద్ధి కార్యకర్తలందరికీ వస్త్రాలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గిద్దలూరు, రాచర్ల ఏరియా కోఆర్డినేటర్ ఎస్.ఓబులేషు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా గిద్దలూరు వైస్‌ఎంపీపీ బండారి నోవెల్, ప్రకాశం జిల్లా బాలబాట డిప్యూటీ డైరెక్టర్ యం.నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా బాలబాట డిప్యూటీ డైరెక్టర్ జి.సుబ్బారావు పాల్గొన్నారు.

# వైసిపీ చేసిన అభివృద్ధి శున్యం:వేగేశన నరేంద్రవర్మ





బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల పట్టణంలోని 10వ వార్డు ప్యాడిసన్ పేట వద్ద నుండి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు ఇస్తు వారికీ చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వం బాపట్లను జిల్లా చేశాము, అభివృద్ధి చేసాము అని గొప్పలు చెప్పుకోవడమే కానీ చేసింది ఏమి లేదని అన్నారు.బాపట్ల పట్టణంలో వార్డులో ఇంటికి ఇంటికి వెళ్లి ప్రజలను సమస్యలను అడుగు తుంటే డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్ స్థంబాలు, రోడ్డులు వేయలేదని ఆవేదన చెందుతున్నారని అన్నారు. వైసిపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ ప్రజలను మోసం చేసారన్నారు. విద్యుత్ బిల్లు అమాంతం నెలలో 7సార్లు పెంచి పేద ప్రజల పై పెను భారం మోపరన్నారు. నిత్యవసర సరుకులు ఏ ఒక్కటీ కూడా ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి నేడు లేదు అన్నారు. మాట తప్పను మడిమ తిప్పను అని అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రజలను అధిక ధరలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా ఆశీర్వదించి తెలుగుదేశం పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యం : ఎమ్మెల్యే స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావడంతోటే రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి ఆధారపడి ఉందని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని పాకాల రోడ్డు వద్ద నుండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో మద్యపానం నిషేదిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోనికి వచ్చిన తర్వాత మద్యపానాన్ని నిషేధించకపోగా మద్యంపై వివిధ టాక్స్‌ల రూపంలో పన్నుల్లో వసూలు చేసి కల్తీ మద్యాన్ని ప్రజలకు అందించిందన్నారు. కల్తీ మద్యం తాగిన రాష్ట్ర ప్రజలువివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రి పాలయ్యారని ఆయన తెలియజేశారు.మాట తప్పడం మడిమ తిప్పడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తత్వమన్నారు. రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుండి తరిమి కొడతారని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ అభివృద్ధి శూన్యం అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర అభివృద్ధిని అగాథం లోనికి తోసివేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తేప్రతి సామాన్యుడికి ధరలు అందుబాటులోకి వస్తాయని రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతున్నారు. తెలుగుదేశం పార్టీ అందించబోతున్న మహిళాశక్తి పథకం ద్వారా మహిళలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందారని భరోసా కల్పించారు. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు తెలుగుదేశం పార్టీకల్పిస్తుందన్నారు. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లో అందించి మహిళల సంక్షేమానికి తెలుగుదేశంపార్టీ తోడ్పడుతుందని ఆయన తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, ఒంగోలు పార్లమెంట్ లీగల్సేల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరపురెడ్డి సుబ్బారావు, నాయకులు షేక్ సంధాని బాషా, సన్నిబోయిన మాలకొండయ్య, ఇమ్మడిశెట్టి రామారావు, శీలం చంటి, షేక్ అబ్దుల్ సుభాన్, నరాల సుధాకర్, అంబటి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవ స్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూల మాలలతో అలంకరణచేసి దేవస్థానం ప్రధానఅర్చ కులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళామండపంలో గోమాతను పూజించి గోపూజ నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు సభ్యులు యం.మధు సూధన రావు, జిలకర అంజలీదేవి నారాయణమూర్తి, ఆలాకొండమ్మ లక్ష్మయ్య, ప్రముఖులు ఎ.బాలకేశవరెడ్డి, జి.వెంకట రామరాజు, టి.యల్. నారాయణ, కె.వెంకటరావు, బాలచంద్రరెడ్డి, దేవస్థానం సిబ్బంది,పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు భోజన వసతి అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు ఆదివారం సిఎస్ పురం పట్టణానికి చెందిన ప్రముఖ నాయ కులు మన్నేపల్లి రవికుమార్, కుటుంబసభ్యులు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించిన బిక్ష దాతలు మన్నేపల్లి రవికుమార్ కుటుంబసభ్యులను స్వామివారి పట్టు వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపి ఆశీర్వదించారు.

## జగన్ సర్కార్‌పై పోరాటం ఆగదు

### 6వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె, నిరసన ప్రదర్శన



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల నిరవధిక సమ్మె ఆరో రోజు భాగంగా ఒంగోలు బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ బొమ్మ వద్ద అంగన్వాడి వర్కర్స్ చెవిలో పువ్వు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా నాయకులు ఏ. ప్రశాంతి, అధ్యక్ష కే. ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంల ఒంగోలు ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అలాగే అంగన్వాడి వర్కర్స్‌కి ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలు హామీలు అమలు చేసే వరకు మా సమస్యను మా సమ్మెను ముగించే లేదని హెచ్చరించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడానికి చూపాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని పై ఒత్తిడి చేసే రూపంలో కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నగర కార్యదర్శి తంగిరాల మహేష్ , యూనియన్ నాయకులు హెమిమో, సిహెచ్ జ్యోతి, కె. సంధ్యారాణి, పద్మ శేషమ్మ, నిర్మల, శ్రీదేవి, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

VASAVI COLLEGE OF PHARMACY
Ravipadu Road, Cumbum, Prakasam District, AP
Contact- 08406232988,9853172777,9347622006,9866486181
Mail-vasavicbm@gmail.com website- www.vasaicollegeofpharmacy.com
Spot and Management Admission Notification for the academic year 2023-24
B.Pharmacy Spot and Management few seats are available interest candidates submit their application along with all certificate zerox copies on or before 26th December 2023 at office of Vasavi College of Pharmacy located at Ravipadu road, Cumbum, Prakasam District, Andhra Pradesh.
Place – Cumbum
Date – 17th December 2023
Principal
Vasavi College of Pharmacy

## తుఫాన్ బాధిత పంట పొలాల జాబితా సిద్ధం చేయాలి: ఏఓ



వేటపాలెం, మేజర్‌న్యూస్: పుల్లరిపాలెం పంచాయితీ పరిధిలోని బచ్చులవారిపాలెం గ్రామంలో మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పొలాలను మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ ఆదివారం సందర్శించడం జరిగింది. అదే విధంగా మండలంలోని అందరూ విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్స్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ల కు 18 తేదీ లోగా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతుల పొలాలను విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్స్, వీఆర్వో, సర్వేయర్ టీమ్ వెళ్లి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేసి, 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు అన్ని రైతు భరోసా కేంద్రాలలో, అన్ని గ్రామ పంచాయితీలలో ఆ జాబితా లను ప్రదర్శించవల్సిందిగా ఆదేశించారు. ఆ జాబితాలపై రైతులు, గ్రామ ప్రజల అభ్యంతరాలు ఏమైనా ఉంటే సేకరించి మార్పులు, చేర్పులు చేసి తుది జాబితాను మండల వ్యవసాయ అధికారి వారికి సమర్పించల్సిందిగా అందరూ విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్స్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లను ఆదేశించారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో నాయి బ్రాహ్మణ మాన్యంలో వెలసినటువంటి శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గోవిందా మాలదారుల స్వాముల ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి శ్రావణ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామి వారి విలక్కీలో భాగంగా శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభావంగ జరిగింది. ఆలయ అర్చకులు శ్రీ అరుణ్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. కళ్యాణం అనంతరం శాంతి హెూమం జరిగింది. కళ్యాణం అనంతరం సుమారు 2వేల మంది భక్తులకు అన్నదానం పంపిణి చేశారు దర్శనం ఆదివారం సాయంత్రం 6:30 నిముషాలకు విష్ణు సహస్రనామ పారాయణము తదనంతరం శ్రీ స్వామి వారు ని అలంకరణ చేసి స్వామి వారి ఉత్సవం కలదు మహిళా గోష్టి ఆధ్వర్యంలో విష్ణు సహస్ర నామ సంకీర్తన గానం, గుంటక వనజాక్షి కోలాటం కలదు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నిట్టూరి వెంకట రమేష్, రావిపాటి శ్రీనివాసులు, తొండమల్ల వెంకటేశ్వర్లు, విట్ట వెంకటేశ్వర్లు, శంఖవరం వినయ్, జిల్లెల్ల వెంకటేశ్వర్లు గోవిందా కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

దర్శి, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో జగన్ ప్రభుత్వానికి తగిన గుణ పఠం చెబుతాం అని అంగన్వాడీ నాయకురాలు అచ్చమంబా అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సమ్మెలో భాగంగా 6వ రోజు అంగన్ వాడీ కేంద్రాల లబ్ధిదారులైన ఫ్రీ స్కూల్ పిల్లలు, గర్భవతులు, బాలింతలతో పాటు కార్యకర్తలు, ఆయాలు ఐ.సి.డి.ఎస్ ఆఫీసు వద్ద నిరసన, ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకి అంగన్‌వాడీ దరిశి ప్రాజెక్టు నాయకురాలు బాదిరెడ్డి అచ్చమాంబ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వం మా సెంటర్లు తాళాలు పగుల గొట్టి అబ్ధిదారులకు పౌష్టిక ఆహారం అందించకుండా సచివాలయ ఉద్యోగులతో పాటు 5గురిని కేంద్రాని కేటాయించి కాలక్షేపం చేయిస్తుందని విమర్శించారు. ఈ ధర్నా, సమ్మెలో సిఐటియు కార్యదర్శి తాండవ రంగారావు, ఈమని నాగేశ్వరరావు, అంగన్‌వాడీ కురిచేడు, దరిశి నాయకులు షేక్ ఫాతిమా, సువర్ణలత, సుభాషిణి, కవలకుంట్ల బాలమ్మ, ప్రశాంతి కుమారి, తిరపతమ్మ, శివకుమారి, ముప్పరాజు సుజాత, నాగమల్లేశ్వరి, షేక్ పర్వీన్ భాను, లక్ష్మీదేవి, దేవమ్మ, ప్రజా నాట్యమండలి నాయకులు ఉప్పు మోహనరావు పాల్గొన్నారు.

# తెలుగు దేశాన్ని గెలిపించండి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని మీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంలో త్రిపురాంతకం బ్రహ్మంగారి కాలనీలో ఆదివారం రాత్రి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రగతి మార్గానికి ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని కోరే నాయకుడు చంద్రబాబు నాయు డు మాత్రమేనని అందుకు తెలుగుదేశం పార్టీని ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో గెలిపించాలని కోరుతూ బ్రహ్మంగారి కాలనీలోని ఇంటింటికి తిరిగి మండల పార్టీ అధ్యక్షుడు మేకల వల్లరాజు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి దేవినేని చలమయ్యల ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి విస్తృతంగా తిరిగి పార్టీ భవిష్యత్తు కార్యక్రమాన్ని బ్రహ్మంగారి కాలనీలోని ప్రజానీకానికి ఎరిక్షన్ బాబు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి అధికారం చేపట్టారని ఆయన ఆశయాలను తీర్చగలిగేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఎరిక్షన్ బాబు అన్నారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆనంద ఉత్సాహంతో తెలుగుదేశం పార్టీ విజయం కోసం వీధుల వెంట తిరిగి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా కోటి అక్షింతలు ఊరేగింపు కార్యక్రమం



మార్కాపురం, మేజర్‌న్యూస్: అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన కోటి అక్షింతలు ఊరేగింపు కార్యక్రమం మార్కాపురం పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. జనవరి 22న కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా అయోధ్య నుంచి మార్కాపురం పట్టణానికి వచ్చినటువంటి స్వామి వారి తలంబ్రాల అక్షింతలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద నుండి డప్పు కోలాట చప్పుళ్ల మధ్య అక్షింతల కలశాలతో శోభయాత్రను నాలుగు మాడవీధులలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్తు అఖిల భారత ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం రామచంద్రుని 600 సంవత్సరాల కల నేటికి తీరిందని ఈ పవిత్రమైన అక్షింతలను జనవరి రెండవ తేదీ నుండి పట్టణ, పరిసర ప్రాంతం గ్రామాలలో ప్రతి ఇంటికి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, స్వామివారి రూపం, ఫొటోలను, ప్రతి గడపకు చేరవేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని 22వ తేదీ ప్రాణ ప్రతిష్ట రోజున ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో దీపాలను వెలిగించి భక్తిని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, పలు హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి సురేష్‌ను కలిసిన జరుగుమల్లి వైసిపి నేతలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబును జరుగుమల్లి మండలం వైసిపి నేతలు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, జరుగుమల్లి పంచాయితీ ఉపసర్పంచ్ దుంప అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు వైసిపి యువ నాయకుడు కే.శేషారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మార్కాపురంలో మంత్రి ఆదిమూలపు సురేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. తొలుత పుష్పగుచ్చమిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇటీవల నియోజవర్గంలో మార్పులలో భాగంగా తనకు కొండేపి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ సమన్వయకర్తగా ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈనెల 21వ తేదీన కొండేపి మండలంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటున్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలు నాయకులు పనిచేయాలని తాను కూడా ఒక కార్యకర్తగా ఉంటూ పని చేస్తూ పార్టీకి బలోపేతం చేయుటకు కృషి చేస్తానని మీతో పాటు మీరందరిలో ఒకరిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి సురేష్ బాబు తెలిపారు. మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మాట్లాడుతూ 2019లో వైసిపి అధికారం వచ్చిందని మళ్లీ 2024లో సీఎం జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అందుకు కొండేపి నియోజకవర్గం ఆదిమరపు సురేష్ బాబును అధిక మెజార్టీ గెలిపించేందుకు మాయా సహాయ సహకారాలు అందిస్తామని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు.

# ఆలూరి హాస్పటల్ వైద్యశిబిరానికి విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆలూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపుని 39వ డివిజన్ పీర్లమాన్యం నందు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు డాక్టర్ ఏవి సుందర్ రావు ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ సాయి గణేష్, డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ అనసూయ బృందం పాల్గొన్నారని చెప్పి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవి సుందర్రావు తెలియపరిచారు. కార్పొరేటర్ గోలి తిరుమల రావు మాట్లాడుతూ ఈ క్యాంపు నందు సుమారుగా 250 మంది పేషెంట్లను చూడడం జరిగి ందని వారందరికీ ఉచితంగా షుగర్ బిపి పరీక్షలతో పాటుగా కంటి పరీక్షలు నిర్వహించారని ఉచితంగా మందుల్ని సరఫరా చేయటం జరిగిందని తెలియపరిచారు. ఈ క్యాంప్ నందు పాల్గొన్న ప్రతి ఒక్క పేషెంట్‌కు ఉచిత ప్రివిలేజ్ కార్డును ఇవ్వడం జరిగిందని ఈ కార్డు ద్వారా పేషెంట్లకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించాలని ఉద్దేశంతో వారికి ఉండే ఆర్థిక భారాన్ని తగ్గించాలనే సదుద్దేశంతో కార్డును ఇవ్వడం జరిగిందని ఈ కార్డు ద్వారా ఉచిత కన్సల్టేషన్‌ను సంవత్సరం పాటు ఇవ్వడం జరుగుతుందని దానితో పాటుగా 20శాతం పరీక్షల మీద రాయితీని, ఇన్ పేషెంట్గా అడ్మిట్ అయిన వారికి 15శాతం రాయితీని ఇవ్వడం జరుగుతుందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మూర్తి సాతులూరి తెలియజే శారు. ఈ క్యాంపు నందు మెడల్ డయాగ్నస్టిక్స్ లాబరేటరీ వారు పాల్గొన్నారు. ఈ క్యాంప్ నందు పాల్గొన్న అవసరమైన వారికీ పరీక్షలపై 50శాతం రాయితీని అందిస్తామని ఆలూరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రమా తెలియ పరిచారు. ఎక్కడ పేద ప్రజలకు క్యాంప్ అవసరమైన వైద్య పరీక్షలతో పాటుగా ఉచితంగా మందుల సరఫరాకు తమ సంస్థ సిద్ధంగా ఉంటుందని ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ గణేష్ తెలిపారు.

## అంగన్వాడీలకు మద్దతుగా ప్రీస్కూల్ పిల్లల తల్లులు

- ఆరో రోజుకు అంగన్వాడీల సమ్మె



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఆరో రోజుకు చేరింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా, అంగన్వాడీలపై సాగిస్తున్న దమన కాండపై అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.కల్పన మాట్లాడారు. ఈ సమ్మెకు మద్దిపాడు అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. సమ్మెకు అంగన్వాడి సెంటర్‌కు వెళ్లే ప్రీస్కూల్ పిల్లల తల్లులు మద్దతు తెలిపారు. సమ్మెలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజిని, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి, మద్దిపా డు ప్రాజెక్టు పరిధిలోని అంగ న్వాడీ టీచర్లు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై దాడులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో అక్రమ మద్యంపై దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను ఎస్సై పోలీస్ శివ నాగరాజు దాడులు చేసి అరెస్టు చేయడం జరిగింది. హనుమంతునిపాడులో నాలి కొండయ్య దగ్గర 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.వొలిచెర్ల చెన్నమ్మ దగ్గర 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. మొత్తం 17 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తప్పవని మండలంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అన్నారు.